RNI NO:TELTEL/ 2023/89546


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 164 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 22 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



# సీఎంగా ఆయనకే మద్దతు

## కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

- ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు
- గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది
- కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్‌ను పోటీలో ఉంచింది
- ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది.

హైదరాబాద్

బిసి రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్‌గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటముల విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు.. పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి - మిగతా3లో



# వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

- వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తాం
- భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయి
- ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడి



# సీఎం వద్దే హోంశాఖ.. పోలీసులకే రక్షణ లేదు

- ఒక రౌడీషీటర్.. పోలీసును హత్య చేసిన ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో బహిర్గతం చేసింది.
- పోలీసులకే రక్షణ లేకపోవడమేంటి?
- ముఖ్యమంత్రి దగ్గర హోమ్ శాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు
- కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి

# జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం

- సురేఖ వివాదం ముగిసింది
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి
- సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలి



హైదరాబాద్

తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తన కంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం - మిగతా3లో










# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్

**న్యూఢిల్లీ :** భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఆయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు. అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నా



రని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# వచ్చే ఏడాది నాటికి మావోయిజం అంతం

**న్యూఢిల్లీ :** దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు.ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్




కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

# ఎన్డీఏ గెలిస్తే.. బిహార్ సీఎం ఎవరు?

బిహార్ శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతోంది. మొదటి దశ పోలింగ్‌కు సరిగ్గా 15 రోజుల సమయం మాత్రమే ఉంది. ప్రధాన కూటములు ఎన్డీఏ, మహాఘఠ్‌బంధన్ గెలుపు వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఒకవేళ ఎన్డీఏ గెలిస్తే ముఖ్యమంత్రి పీఠం ఎవరు అధిష్టిస్తారనే అనుమానం తాజాగా మొదలయింది. బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా సేవలు అందించిన 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు మరో చాన్స్ ఉంటుందా, లేదా అనే చర్చ నడుస్తోంది. నితీశ్ మద్దతుదారులు మాత్రం ఆయనే మళ్లీ సీఎం అంటూ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. తాజా ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిస్తే, ఎవరు సీఎం అవుతారనే దానిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో నితీశ్ భవితవ్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక టీవీ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. "నితీష్ మా ఎన్నికల ప్రచారానికి నాయకత్వం వహిస్తారు. ఎన్డీఏ కూటమిలోని భాగస్వామ్య పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ముందుగా తమ తమ పార్టీ నాయకులను ఎన్నుకుంటారు. తర్వాత వారు కలిసి కూర్చుని తదుపరి ప్రభుత్వానికి ఎవరు నాయకత్వం వహించాలో నిర్ణయిస్తారు" అని అన్నారు.

**నితీశ్‌కు బీజేపీ ధోకా**

అమిత్ షా వ్యాఖ్యలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. నితీశ్ కుమార్‌కు బీజేపీ ధోకా ఇవ్వడం ఖాయమన్నట్టుగా ప్రచారం మొదలు పెట్టాయి. నితీశ్ మరోసారి సీఎం కాలేరని అమిత్ షా స్పష్టంగా చెప్పారని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ఎక్స్‌లో బీజేపీ వీడియో షేర్



చేసింది. అమిత్ షా మాటలను కాంగ్రెస్ పార్టీ వక్రీకరించిందని, స్వప్రయోజనాల కోసం బిహార్ ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని కమలనాథులు కౌంటర్ ఇచ్చారు.

**షాకు చిరాగ్ మద్దతు!**

అమిత్ షాకు మద్దతుగా బీజేపీ కీలక మిత్రుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. "ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రిని ఎన్నుకునే సాధారణ ప్రక్రియ గురించి అమిత్ షా ప్రస్తావిం చారు. ఐదు పార్టీలతో కూడిన మా కూటమిలో గెలిచిన ఎమ్మెల్యేలు తమ నాయకుడిని ఎన్నుకుంటారు. ఈ ప్రక్రియను గౌరవించాలి" అని అన్నారు. కాగా, సీట్ల పంపిణీ వ్యవహారంలో చిరాగ్ గట్టిగా పట్టుబట్టి లోక్ జన్ శక్తి పార్టీకి 29 సీట్లు సాధించుకున్న సంగతి తెలిసిందే.

**ముందే ప్రకటించాలి**

హిందుస్తానీ అవామ్ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ మాత్రం భిన్నంగా మాట్లాడారు. కూటమిలో క్లారిటీ, యునిటీ కోసం ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికలకు ముందే ప్రకటించాలన్నారు. ఎన్డీఏ ముఖ్యమంత్రి నితీశ్ కుమారే అంటూ రాష్ట్రీయ లోక్‌మంచ్ ?? జాతీయ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహ్ ప్రకటించారు. నితీశ్ నాయకత్వంలో ఎన్నికల్లో గెలుస్తామని, మళ్లీ అధికారంలోకి వస్తామని మీడియాతో అన్నారు.

**పీకే జోస్యం ఫలిస్తుందా?**

నితీశ్ కుమార్‌కు ఈసారి అధికార యోగం లేదని జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చెబుతూ వస్తున్నారు. జేడీయూకి పరాభవం తప్పదని, 25 సీట్లు కూడా రావని ఆయన అంటున్నారు. శారీరకంగా అలసిపోయి, మానసికంగా బలహీనపడిన నితీశ్ కుమార్ రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపించలేరని పేర్కొన్నారు. జేడీయూ సంప్రదాయ ఓట్లకు జన్ సురాజ్ పార్టీ గండి కొడుతుందని ప్రశాంత్ కిశోర్ అంచనా వేస్తున్నారు.

**నల్లేరు మీద నడక కాదు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ ఫేస్‌గా నితీశ్ కుమార్ ప్రస్తుతం ఉన్నప్పటికీ తర్వాత పరిస్థితుల గురించి అమిత్ షా సూచనప్రాయంగా వెల్లడించడంతో చర్చ మొదలైంది. ఒకవేళ ఎన్డీఏ కూటమి మెజారిటీ స్థానాలు సాధించి, జేడీయూకు తక్కువ సీట్లు వస్తే నితీశ్‌కు సీఎం పదవి కట్టబెడతారా, లేదా అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 14న వెలువడే ఎన్నికల ఫలితాలపై నితీశ్ భవితవ్యం ఆధారపడి ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# ఈ పండుగ సీజన్‌లో రికార్డు అమ్మకాలు..
# చరిత్ర సృష్టించిన భారత రిటైల్ మార్కెట్

**న్యూఢిల్లీ :** ఈ ఏడాది దసరా, దీపావళి పండగ సీజన్‌లో భారత రిటైల్ మార్కెట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. దేశవ్యాప్తంగా వస్తువులు, సేవల రూపంలో కలిపి ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పైగా వ్యాపారం జరిగినట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దేశ రిటైల్ చరిత్రలోనే ఒక పండగ సీజన్‌లో ఈ స్థాయిలో టర్నోవర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) పరిశోధన విభాగమైన సీఏఐటీ రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ మంగళవారం ఈ వివరాలను విడుదల చేసింది. ఈ ఏడాది నవరాత్రుల నుంచి దీపావళి వరకు జరి గిన మొత్తం వ్యాపారం సుమారు రూ.6.05 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇందులో వస్తువుల అమ్మకాలు రూ.5.40 లక్షల కోట్లు కాగా, సేవల రంగంలో మరో రూ.65,000 కోట్ల వ్యాపారం జరిగింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.4.25 లక్షల కోట్ల అమ్మకాలతో పోలిస్తే ఇది ఏకంగా 25 శాతం అధికం.పలు కీలక వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం ఈ భారీ అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. స్వీట్లు, గృహాలంకరణ వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, పాదరక్షలు వంటి వాటిపై పన్నుల భారం తగ్గడంతో ధరలు అందుబాటులోకి వచ్చాయని, వినియోగదారుల నుంచి కొనుగోలు శక్తి పెరిగిందని సర్వేలో తేలింది. జీఎస్టీ తగ్గింపు వల్లే తమ అమ్మకాలు పెరిగాయని సర్వేలో పాల్గొన్న 72 శాతం మంది వ్యాపారులు అభిప్రాయపడ్డారు.పండగ సీజన్ సృష్టించిన ఈ జోష్‌తో లాజిస్టిక్స్, రవాణా, ప్యాకేజింగ్, డెలివరీ వంటి రంగాల్లో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి లభించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.



ఇక, మొత్తం అమ్మకాల్లో దాదాపు 85 శాతం వాటా రిటైల్ మార్కెట్ ద్వారానే జరగడం విశేషం. గ్రామీణ, పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి కూడా కొనుగోళ్ల మద్దతు లభించింది. మొత్తం అమ్మకాల్లో ఈ ప్రాంతాల వాటా 28 శాతంగా ఉంది."ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయక త్వంలో ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో 2025 దీపావళి ఒక మైలురాయిగా నిలిచింది" అని సీఏఐటీ ఒక ప్రకటనలో పేర్కొంది. సంప్రదాయం, సాంకేతికత, భారతీయ వాణిజ్యంపై నమ్మకానికి ఈ విజయం ప్రతీక అని వ్యాఖ్యానించింది.

## మల్లోజలకు వార్నింగ్

**న్యూఢిల్లీ :** ఇటీవల జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టు నేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు మావోయిస్టు పార్టీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. వారిని క్షమించేది లేదని, కఠినంగా శిక్షించి తీరుతామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో, ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 24న దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ మరో ప్రకటన విడుదల చేసింది.ఈ మేరకు మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరిట ఓ లేఖ విడుదలైంది. పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వేణుగోపాల్, ఆశన్నలు తీవ్రమైన నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని ఆ లేఖలో ఆరోపించారు. "విప్లవోద్యమానికి ద్రోహం చేసిన మల్లోజుల, ఆశన్నలకు అమరుల సాక్షిగా శిక్ష తప్పదని శపథం చేస్తున్నాం. వారి చర్యలను పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది" అని లేఖలో పేర్కొన్నారు. ఈ కుట్ర 'ఆపరేషన్ కగార్'తో మొదలైందని వారు ఆరోపించారు. మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మరో లేఖ విడుదలైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 'ఆపరేషన్ కగార్' పేరుతో యుద్ధం చేస్తున్నాయని, మావోయిస్టులను హత్య చేస్తున్నా యని ఆ లేఖలో విమర్శించారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఈ నెల 23 వరకు దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని, 24వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయా లని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

## వారంలోగా ఆ పని పూర్తిచేయండి..
## అధికారులకు కర్ణాటక సీఎం ఆదేశాలు



బెంగళూరులో రోడ్ల దుస్థితి గురించి, ట్రాఫిక్ సమస్యల గురించి కొంతకాలంగా కర్ణాటక సర్కారుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బయోకాన్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు ఈ సమస్యలను లేవనెత్తారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల లోగా బెంగళూరు రోడ్లపై ఉన్న అన్ని గుంతలను పూడ్చేయాలని సీఎం ఆదేశించారు. నగరంలోని ఐదు కార్పొరేషన్ల పరిధిలోని గుంతల మరమ్మతులకు అక్టోబర్ 31 వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వైట్ టాపింగ్ సహా రోడ్ల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు రోడ్ల సమస్యలపై గ్రేటర్ బెంగళూరు అథారిటీ చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు, ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ తుషార్ గిరినాథ్ సహా తదితర అధికారులతో చర్చించినట్లు సీఎం తెలిపారు. అయితే ఈ ఏడాది ఎక్కువ వర్షాలు పడడంవల్ల రోడ్లపై పడిన గుంతలను పూడ్చడం ఆలస్యమయ్యిందని పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు కొనసాగుతున్నాయని, వైట్ టాపింగ్ చేయడంవల్ల రోడ్లు 25 నుంచి 30 ఏళ్లపాటు మన్నికగా ఉంటున్నాయని తెలిపారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ కేసు..
## కన్సల్టెంట్‌గా అడ్వొకేట్ ఉమేష్ సాల్వి

**న్యూఢిల్లీ:** జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల వివాదంలో భాగంగా ఆ కేసును విచారించే జడ్జిల కమిటీకి సహాయం చేయడానికి న్యాయవాది కరణ్ ఉమేష్ సాల్వి కన్సల్టెంట్‌గా నియమితుల య్యారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఉమేష్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.



జస్టిస్ వర్మపై అభిశంసన ప్రక్రియలను ప్రారంభించడానికి లోక్‌సభలో మద్దతు ఇచ్చిన తీర్మానం తర్వాత ఈ కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా తాజాగా సదర కమిటీకి న్యాయ సహాయం అందించడానికి కరణ్ ఉమేష్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా. జస్టిస్ యశ్వంత్ వర్మను అభిశంసించాలన్న ప్రతిపాదనపై ఆగస్టు నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపీలు సంతకాలు చేశారు. దీనిలో భాగంగా ముగ్గురు సభ్యులతో కూడిన జడ్జిల ప్యానల్‌ను నియమించగా, తాజాగా కరణ్ ఉమేవ్ సాల్విని కన్సల్టెంట్‌గా నియమించారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మదన్ మోహన్ శ్రీవాస్తవ్, సీనియర్ న్యాయవాది బి.వి. ఆచార్యలు సభ్యులుగా ఉన్నారు.

## విభేదాల వేళ సీఎం,
## డిప్యూటీ సీఎంను కలిసిన కిరణ్ మజుందార్



**బెంగళూరు:** మెట్రోపాలిటన్ సిటీ బెంగళూరులో రోడ్ల దుస్థితిపై ఇటీవల కాలంలో కర్ణాటకలో రాజకీయ దుమారం రేగింది. బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం కూడా చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకేను కిరణ్ మజుందార్ మంగళవారం ఉదయం వారి నివాసాలకు వెళ్లి కలుసుకున్నారు. తమ మేనల్లుడి వివాహానికి హాజరు కావాల్సిందిగా ఉభయులనూ ఆహ్వానించినట్టు తెలిసింది. కాగా, తమ మధ్య సమావేశంపై డీకే సామాజిక మాధ్యమం ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై తాము చర్చించినట్టు ఆయన తెలిపారు.

మాటల యుద్ధం

కొద్ది రోజులుగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై కిరణ్ మజుందార్, డీకే శివకుమార్ మధ్య మాటల యుద్ధం సాగుతూ వచ్చింది. బెంగళూరు రోడ్లు, చెత్తతో తాను ఇబ్బందులు పడినట్టు ఒక విదేశీ విజిటర్ చేసిన వ్యాఖ్యలపై మజుందార్ స్పందించడం చర్చనీయాంశమైంది. సవాళ్లను ఎదుర్కొనేందుకు తాము సిద్ధమేనని, అయితే కొందరు వ్యక్తిగత ఎజెండాతో మాట్లాడుతున్నారని డీకే విమర్శలు గుప్పించారు. బీజేపీ హయాంలో ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. అయితే బీజేపీ హయాంలో కూడా తాము ఇదే ప్రశ్న వేసినట్టు మజుందార్ ఆ తర్వాత వివరణ ఇచ్చారు.

# మావోయిస్టులు లొంగిపోయి, జన జీవన స్రవంతిలో కలవాలి

-మొదటిపేజీ తరువాయి

బాధ్యతతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న"పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21కి మహోన్నత చరిత్ర ఉంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎందరో పోలీసులు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారు. వారందరికీ పేరు పేరునా హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారు. గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం చెందారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారు. మూడు రోజుల కింద నిజామాబాద్ లో సిసిఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీ తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ వెల్ఫేర్ నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించాం. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నా. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం. ఇందుకోసం పోలీస్ శాఖకు పూర్తి స్వేచ్ఛతోపాటు విస్తృత అధికారాలు ఇచ్చాం. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.

### సైబర్ క్రైమ్ పెరిగింది

మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి. టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్. సాంకేతికత వినియోగంలో తెలంగాణ పోలీసులు అందరికంటే ముందంజలో ఉండటం మనకు గర్వకారణం. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం. ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది. సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోంది. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి. కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది. మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి. దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి. ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతతో పని చేసిన అధికారుల కృషిని మా ప్రభుత్వం గుర్తించింది. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోంది. పోలీసు ఉద్యోగమంటే కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, ఎఎఖ రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తుంటారు. ఇంతటి కఠినమైన సవాళ్లతో బాధ్యతలు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్ఐలను రిక్రూట్ చేసింది. రాజకీయ జోక్యం లేకుండా పోలీసులు స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించాం. సంఘవిద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాం. ఇందులో 50 శాతం సీట్లు పోలీస్ సిబ్బంది పిల్లలకు, మిగతా 50 శాతంసాధారణ పౌరుల పిల్లలకు కేటాయించాం. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం. పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుంది. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. కాబట్టి పోలీసులు తమ వృత్తి నిర్వహణలో వీటిని పాటించడానికి ప్రయత్నించాలి. ప్రజల సమస్యల పరిష్కారం, నేరాల నిరోధం, పోలీస్ శాఖపై నమ్మకం పెంచేలా మీ బాధ్యతలు ఉండాలి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్ ను అనుసరించాలి. ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం. సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని' సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా... వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది. నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది. రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది. సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది. ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుంది స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి. బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది. దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

## సీఎం వద్దే హెూంశాఖ.. పోలీసులకే రక్షణ లేదు

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే హెూంశాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం, హరీష్ రావు మాట్లాడుతూ.. ఒక రౌడీషీటర్.. పోలీసును హత్య చేసిన ఘటన రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో బహిర్గతం చేసింది. పోలీసులకే రక్షణ లేకపోవడమేంటి?. ముఖ్యమంత్రి దగ్గర హెూమ్ శాఖ ఉన్నప్పటికీ రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవు. కానిస్టేబుల్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి. ప్రభుత్వంలోని పెద్దలు గుండాల లాగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకే రక్షణ లేకుండా పోయింది. పారిశ్రామికవేత్తలకు తుపాకులు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడేది వాస్తవం కాదా?. మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులే అంత ఓపెన్‌గా మాట్లాడుతుంటే.. ఇంకా తప్పు జరగలేదని ఎవరు భావించాల్సి ఉంటుంది?. ఈ అంశంపై సిట్ విచారణ చేపట్టాలి. పెట్టుబడిదారులను బెదిరించి.. గన్ కల్చర్ చేపట్టి వాటాలు పంచుకుంటున్నారు. మేము అగ్రికల్చర్‌ను తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గన్ కల్చర్‌ను తీసుకొచ్చింది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.


## జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి: కిషన్‌రెడ్డి



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

## సీఎంగా ఆయనకే మద్దతు

-మొదటిపేజీ తరువాయి



ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

# పోలీసు అమరుల త్యాగాలకు నమనం







**కలెక్టర్ రాహుల్ రాజ్**

**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులే ప్రధాన బలం..**

**మెదక్,అక్టోబర్21(సూర్యరేఖ)** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సోమవారం మెదక్ పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఆయనకు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కలెక్టర్ అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో క్షణక్షణం గడిపి,వారితో అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..."శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసాహసాలు అత్యంత కీలకం..ప్రజలు భయాందోళన లేకుండా జీవించేందుకు పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారు.గ్రామాలకో, మారుమూల ప్రాంతాలకో వెళ్ళి సేవలందించడం పోలీసుల గొప్పతనం, "అని తెలిపారు.గత రెండు దశాబ్దాల్లో మెదక్ జిల్లాలో కూడా అసాంఘిక పరిణామాల వల్ల అనేక మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. "పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి,వారు చూపిన ఆశయాలను కొనసాగించడం ద్వారానే వారికి నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది,"అని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ...పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి ఆదర్శం..ప్రతి సంవత్సరం వారిని స్మరించుకోవడం ద్వారా పోలీస్ డిపార్ట్‌మెంట్ ధైర్యసహసాలతో ముందుకు సాగుతుంది,"అని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది,అమరవీరుల కుటుంబ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విప్లవ జ్వాల అమరజీవి అష్ఫాఖ్



మాతృదేశ విముక్తి పోరాటంలో ప్రాణాలకు తెగించి పోరాడిన యువ విప్లవ కారుల్లో అష్ఫాఖుల్లా ఖాన్ ప్రముఖుడు. వయసుకు మించిన పరిణితితో కేవలం 27 సంవత్సరాలకే నూరేళ్ళ ఖ్యాతినార్జించి, దేశంకోసం ఉరితాడును ముద్దాడిన మేరునగ ధీరుడు. మాతృభూమిని ఆంగ్లేయుల దాస్యశృంఖలాల నుంచి విముక్తం చేయాలనుకున్న క్రమంలో తనత్యాగం వృధా పోదని, మరెందరో త్యాగధనులకు స్ఫూర్తినిస్తుందని నిర్భయంగా ప్రకటించిన సాహస వీరుడు. తనదేశం తప్పకుండా స్వేచ్ఛా వాయువులు పీలుస్తుందని, అతిత్వరలో బానిస సంకెళ్ళు తెగిపోతాయని ధీమాగా పలికిన దేశభక్తుడు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి తానే మేడలో వేసుకున్నధీశాలి. నా దేశ సోదరులారా.! మీరు మొదట భారతీయులు. ఆ తర్వాతే మీమీ మతధర్మాలు. మీరు ఏమతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకండి. ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించండి. దేశ విముక్తే మన లక్ష్యం కావాలి '. అంటూ దేశంపట్ల బాధ్యతను గుర్తుచేస్తూ కర్తవ్యబోధ చేసిన దార్శనికుడు. ఆంగ్లేయులకు కంటిమీద కునుకు లేకుండా చేసి ముచ్చెమటలు పట్టించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 సంవత్సరం అక్టోబర్ 22 తేదీన ఉత్తర ప్రదేశ్ లోని షాజహాన్‌పూర్ లో జన్మించాడు. మజ్హరున్నీసా, షఫీఖుల్లాహ్ ఖాన్ తల్లిదండ్రులు. ఆరుగురు సంతానంలో అష్ఫాఖ్ చిన్నవాడు. మిషనరీ స్కూల్ లో చదువుకున్నాడు. తల్లి దండ్రులు విద్యావంతులు. తండ్రి షఫీఖ్ పోలీసు శాఖలో ఉద్యోగం చేశాడు. అష్ఫాఖ్ ప్రాథమిక ఇస్లామీయ పరిజ్ఞానమంతా తల్లి వద్దనే నేర్చుకున్నాడు. అష్ఫాఖ్ కు ధార్మిక విద్యలో మంచి శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు ఒక ధార్మిక గురువును ఏర్పాటు చేశారు. ఆ పండితుడు కూడా గొప్ప దేశభక్తుడు. ఎట్టి పరిస్థితిలోనూ విదేశీ వస్తువులు వాడేవాడుకాదు. ఆంగ్లేయుల అరాచకాలను, వారి ఆధిపత్య ధోరణిని అష్ఫాఖ్ కు విడమరచి చెప్పేవాడు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి విముక్తి కల్పించడం గొప్ప పుణ్యకార్యమని, వారికి సహకరించినా, వారితో స్నేహం చేసినా నరకం రుచి చవిచూడాల్సి ఉంటుందని చెప్పేవాడు. గురువు మాటలు అష్ఫాఖ్ ను అమితంగా ప్రభావితం చేశాయి. స్వయంగా తల్లికూడా విద్యాధికురాలు కావడంతో పిన్న వయసులోనే అతనికి గొప్ప జ్ఞాన సంపద సమకూరింది. కుటుంబ నేపథ్యం రాజకీయాలకు అతీతమైనా, తన ఆలోచనలు మరోలా సాగేవి. దీంతో అష్ఫాఖ్ ఎప్పుడెప్పుడు విప్లవోద్యమంలోకి దూకాలి, ఎప్పుడు బ్రిటిషర్ల ముష్కర పాలన నుండి దేశానికి విముక్తి కల్పించాలి.. అని కలలు కంటూ ఉండేవాడు. సరిగ్గా ఆసమయంలోనే గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం కూడా ప్రారంభమైంది. విద్యార్థిగా ఉంటూనే అష్ఫాఖ్ ఆ ఉద్యమంలో పాలు పంచుకున్నాడు. విదేశీ వస్తువులను వాడడం , ఆంగ్ల వస్త్ర ధారణ చేయడం మానేశాడు. విదేశీ వస్తువుల వాడకం ఆంగ్లేయుల బానిసత్వానికి చిహ్నమని, వీటి వాడకం మానేయాలని ప్రచారమే ప్రారంభించాడు. ఈచర్య కుటుంబీకుల్ని కలవర పరిచింది. మిషన్ స్కూల్ ఆయన్ని పాఠశాలనుండి బహిష్కరించింది. అయినా సరే అష్ఫాఖ్ బెదరలేదు, నిరాశ చెందలేదు. ప్రపంచంలోని ప్రభావవంతమైన విప్లవ వీరుల చరిత్రలు చదివి ప్రేరణ పొందేవాడు. తను కుడా వారికి లాగానే మాతృదేశంకోసం పోరాడి చరిత్రలో నిలిచి పోవాలని, దానికోసం తాను ఏమైపోయినా పరవాలేదని దృఢంగా నిర్ణయింకున్నాడు. మిషన్ స్కూల్లో విప్లవ దళ సభ్యుడు, సహ విద్యార్థి రాజారాం కోసం వెదికాడు. కాని అతని జాడ దొరకలేదు. ఇతర విప్లవ దళ సభ్యులను కలుసుకోడానికి ప్రయత్నించి, చివరికి రాంప్రసాద్ బిస్మిల్ ను కలుసుకోగలిగాడు. తనుకూడా అష్ఫాఖ్ కు లాగానే దేశ విముక్తికోసం కలలు గంటూ దేనికైనా సిద్ధమని రంగంలోకి దూకిన విప్లవకారుడు. పదహారణాల సనాతనవాది. ఆర్యసమాజీకుడు. ఒకవైపు అష్ఫాఖ్ సాంప్రదాయ కుటుంబానికి చెందిన ముస్లిం. మరోవైపు సనాతన హిందూ కుటుంబానికి చెందిన ఆర్య సమాజ సభ్యుడైన హిందువు. ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి. చాలాకాలం ఇద్దరి మధ్య సఖ్యత కుదరలేదు. కాని ఇద్దరి లక్ష్యం ఒక్కటే.. బానిస బంధనాలనుండి దేశానికి విముక్తి. ఎవరి ధర్మాలను వారు పాటిస్తూనే దేశం కోసం ఒక్కటై భావితరాలకు ఆదర్శంగా నిలిచిపొయ్యారు. ఇప్పుడు వీరికి ఉద్యమ అవసరాలకోసం పైకం కావాలి. దానికోసం ఒక పథకం ఆలోచించి, ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా 1925 ఆగష్టు 9 వ తేదిన అష్ఫాఖుల్లా ఖాన్, రాంప్రసాద్ బిస్మిల్ , చంద్రశేఖర్ ఆజాద్ , రాజేంద్ర లాహిరి, రోషన్ సింగ్ లాంటి మరికొందరు విప్లవ మిత్రులతో కలిసి కాకోరీ గ్రామం వద్ద ప్రభుత్వ ఖజానాతో వెళుతున్న రైలును దోపిడీ చేశారు. పట్టుమని పదిమంది కూడా లేని యువకులు ఏకంగా బ్రిటిషోడి ఖజానాకే గురి పెట్టి, రైలునే దోచేయడం ఆంగ్లాధికారులకు తల తీసేసినంతపనైతే, ఉద్యమ కారులకు కొత్త ఉత్సాహాన్ని అందించినట్లయింది. దీంతో ఆంగ్లాధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సోదాలు ముమ్మరం చేసి, సెప్టెంబరు 26 న రాంప్రసాద్ బిస్మిల్ ను అరెస్టుచేశారు. అష్ఫాఖ్ ఇంటిపైకూడా పోలీసులు దాడిచేశారు. కాని అష్ఫాఖ్ వారికి దొరక్కుండా తప్పించుకున్నాడు. ఎలాగో బనారస్ చేరుకొని పది నెలలపాటు అక్కడే ఒక కంపెనీలో పనిచేశాడు. తరువాత ఇక ఏమాత్రం అజ్ఞాతంలో ఉండలేక దేశానికి ఉపయోగపడాల్సిందేనని, దానికోసం మార్గాలు అన్వేషిస్తూ ఢిల్లీ చేరుకున్నాడు. అక్కడొక మిత్రుడు చేసిన నమ్మక ద్రోహంతో పోలీసులకు పట్టుబడ్డాడు. నయానా భయానా లొంగదీసుకొని మిగతా వారి సమాచారం రాబట్టాలని పోలీసులు ఎంతప్రయత్నించినా అష్ఫాఖ్ ఏమాత్రం భయపడలేదు. చివరికి 1927 డిసెంబర్ 19 వ తేదీన అష్ఫాఖ్ ను ఉరితీయాలని తీర్పు వెలువడింది. ప్రాణత్యాగానికి ఏనాడో సిద్ధపడ్డ అష్ఫాఖ్ , మాతృదేశ విముక్తికోసం ఉరికంబాన్నెక్కబోతున్నందుకు గర్వపడుతున్నానని సగర్వంగా ప్రకటించాడు. ఇంతటి అదృష్టం అందరికీ దక్కదని, ఇన్నికోట్ల మంది ముస్లిం జనాభాలో దేశంకోసం బలిపీఠమెక్కబోతున్న తొలి ముస్లింను తానే అయినందుకు సంతోషంతో పొంగిపోతున్నాని గర్వంగా చెప్పుకున్నాడు. ఉరితాడును పూమాలగా స్వీకరించిన ఈధీశాలి, ' నా మాతృదేశమా.. సదా నీసేవ చేస్తూనే ఉంటా.. ఉరిశిక్షయినా, యావజ్జీవమైనా.. సంకెళ్ళ దరువుతో నీ కీర్తిగానం చేస్తూనే ఉంటా.' అని కవితాత్మకంగా తన దేశభక్తిని చాటిచెప్పాడు. ఆరోజు రానే వచ్చింది. అష్ఫాఖ్ తెల్లవారు ఝామున్నే నిద్రలేచి స్నాన పానాదులు ముగించుకున్నాడు. శుభ్రమైన వస్త్రాలు ధరించాడు. ప్రాతఃకాల ఫజర్ నమాజు (దైవప్రార్థన) ఆచరించాడు. తరువాత ఖురాన్ పారాయణం లో లీనమైపోయాడు. అంతలో జైలు అధికారులు అక్కడికి వచ్చారు. వారిని చూస్తూ పలకరింపుగా, ' ఏర్పాట్లు పూర్తయ్యాయా ? 'అని ప్రశ్నించాడు చిరునవ్వుతో.. 'మన్నించండి, మేము నిమిత్తమాత్రులం' అన్నారు వారు. ' అయ్యో.. ఉద్యోగులుగా మీ ధర్మం మీరు నెరవేర్చారు. ఇందులో మీ తప్పేమీ లేదు.' అంటూ, ఖురాన్ గ్రంథం చేత పట్టుకొని ' దేవా..వచ్చేస్తున్నా..!' అంటూ వధ్యస్థలి వైపుకు కదిలాడు అష్ఫాఖ్ చిరుదరహాసంతో..ప్రాతఃకాల ప్రకృతి మాత ఈతంతంగాన్నంతా చేష్టలుడిగి చూస్తూఉండి పోయింది. అమరజీవి అష్ఫాఖుల్లా ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపొయ్యాయి. కేవలం 27 సంవత్సరాల అతి పిన్నవయస్కుడైన దేశభక్తుడు నిండునూరేళ్ళ జీవితాన్ని పణంగా పెట్టి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచాడు. వందేళ్ళ కీర్తిని మూటగట్టుకున్నాడు. భూప్రపంచం ఉన్నంత వరకు దేశం పట్ల బాధ్యతను గుర్తుచేస్తూ షహీద్ అష్ఫాఖ్ త్యాగం సజీవంగా ఉంటుంది.

# పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

**పోలీస్ కమిషనర్ యస్. యం. విజయ్ కుమార్**

**సిద్దిపేట :** పోలీస్ కమిషనర్ యస్. యం. విజయ్ కుమార్, అడిషనల్ డీసీపీలు అడ్మిన్ సిహెచ్ కుషాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా పోలీసు అధికారులు, మరియు అమరుల పోలీస్ కుటుంబ సభ్యులతో మరియు అధికారులు సిబ్బంది కలిసి పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద పుష్పగుచ్చాలు వేసి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆర్ఎస్ఐ సాయిప్రసాద్ స్మృతి పెరేడ్ గౌరవ వందనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లాలో గతంలో విధి నిర్వహణలో అమరులైన యాదగిరి సిఐ, రామవరం హుస్నాబాద్ జాన్ విల్సన్, యస్ఐ రామవరం, హుస్నాబాద్, రాజగోపాలచారి, యస్ఐ దౌల్తాబాద్, చంద్రయ్య, హెచ్.సి.156, దౌల్తాబాద్, రాంమూర్తి, పిసి 2173, కొండాపూర్ మద్దూర్, ప్రకాష్ సింగ్, పిసి, 956, సింగరాయికొండ, కోహెడ పోలీసులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తరఫున ఎప్పుడు అండగా నిలుస్తామని తెలుపుచున్నాను.21 అక్టోబర్ 1959 లో యస్ఐ కరీంసింగ్ మరియు 20 మంది జవాన్లు కలసి లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ వారి పై దాడి చేసి 10 మందిని హతమార్చినారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్-21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినవోత్సవముగా ఫ్లాగ్ డే, జరుపుకోవడం ఆ పవిత్ర స్థలం నుండి ప్రారంభమైనది. పోలీసులు విపత్కర, క్లిష్ట పరిస్థితులలో వారి ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారు.

## అక్కన్నపేట రైల్వే స్టేషన్‌కు మౌలిక సదుపాయాలే లేవు..

**రైల్వే అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం..**



**రామాయంపేట,అక్టోబర్21 (సూర్యరేఖ)** రామాయంపేట మండలంలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతోంది. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని పరిస్థితుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్కన్నపేట గ్రామానికి చెందిన పోలీసు దేవేందర్ మాట్లాడుతూ... "అక్కన్నపేట రైల్వే స్టేషన్ ఘన చరిత్ర కలిగినది.కానీ నేటి వరకూ రైల్వే అధికారులు మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు. స్టేషన్‌లో మూత్రశాలలు,తాగునీటి సదుపాయం ప్రయాణికుల కోసం కూర్చునే స్థలాలు వంటి అవసరమైన సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రెండు దశాబ్దాలుగా రైల్వే రీజినల్ మేనేజర్,జనరల్ మేనేజర్‌లకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయిందని దేవేందర్ తెలిపారు.అక్కన్నపేట నుండి మెదక్ సికింద్రాబాద్ మార్గం మధ్యలో ఈ స్టేషన్ ప్రధాన జంక్షన్‌గా మారినా,అజంతా వంటి ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక్కడ ఆగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైల్వే రిజర్వేషన్ కౌంటర్ లేక ప్రయాణికులు సమీప పట్టణాలకు వెళ్లి టిక్కెట్లు తీసుకోవాల్సి వస్తోందని ఆయన వాపోయారు. ప్రజల సౌకర్యార్థం రైల్వే అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి స్టేషన్‌లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో విఫలమయ్యారని తెలిపారు.

## పొలం నుండి వెళ్లిన మహిళ అదృశ్యం..



**రామాయంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన బుడయ్యతో శకాని రేణుకతో10 సంవత్సరాల క్రితం తన వివాహం జరిగిందని ఆమె వయసు 32 సంవత్సరాలు ఉంటుందని వృత్తి రీత్యా కూలీ అని తెలిపారు.ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తన భార్య మరియు పిల్లలు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి అక్కడ వరి మిషన్ నడుపుతుండగా,అదే రోజు సుమారు 11 గంటలకు తన భార్య ప్రకృతి పిలుపులు పూర్తయిన తర్వాత తాను వచ్చానని పేర్కొన్నాడు.మధ్యాహ్నం1:30 గంటలకు తిరిగి రాలేదని పిల్లలకు చెప్పి పొలం నుండి వెళ్లిపోయిందని తెలిపారు.ఆమె పొలం నుండి వెళ్ళేటప్పుడు నీలం రంగు బ్లౌజ్ మరియు నీలం రంగు చీర ధరించిందని అతని భార్య ముఖం ఓవల్ ఆకారపుది.ఎత్తు 5 అడుగులు మరియు సాధారణ రంగు.పిటిషన్ దాఖలు చేయడంలో ఆలస్యం కావడంతో అతను చుట్టుపక్కల ప్రాంతాలలో తన భార్య కోసం వెతకడం జరిగిందని,అందువల్లన చట్టపరమైన చర్య తీసుకోవాలని అతను అభ్యర్థించాడు.ఈ మేరకు భర్త దరఖాస్తు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## అర్ధరాత్రి పోస్టుమార్టం...
## తెల్లారేసరికి అంత్యక్రియలు పూర్తి

**నిజామాబాద్ :** నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన సంగతి తెలిసిందే. అతడి అంత్యక్రియలు ఈ రోజు తెలవరాక ముందే పూర్తయ్యాయి. అర్ధరాత్రి 2 గంటల సమయంలో జిజిహెచ్ ఆసుపత్రి మార్చురీలో రియాజ్ మృత దేహానికి పోస్టుమార్టం జరిగింది. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మూడు గంటల ప్రాంతంలో బందోబస్తు నడుమ రియాజ్ మృతదేహం ఆసుపత్రి నుండి తరలించారు. అనంతరం మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించారు. దీంతో మంగళవారం తెల్లవారు జామున రియాజ్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.కాగా బైకులు,బుల్లెట్ వాహనాలను దొంగిలించడంలో రియాజ్ సిద్ధహస్తుడు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు కేసులు. గత మూడేళ్లలో దాదాపు 40 కేసులు నమోదైనాయి. దొంగిలించిన వాహనాలకు ఇంజిన్ నంబర్లు మార్చి, మహారాష్ట్రలో వాహనాలు అమ్మి సొమ్ము చేసుకునేవాడు. మూడుసార్లు జైలుకు వెళ్లి బెయిలుపై తిరిగొచ్చిన రియాజ్ నేర చరిత్రను కొనసాగించాడు. ఈ క్రమంలో ఓ దొంగతనం కేసులో రియాజ్‌ను అక్టోబర్ 17న పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు యత్నించారు. స్టేషన్‌కు తరలిస్తుండగా కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడిచేసి పరారయ్యాడు. ఈ దాడిలో కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. దీనిని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ విభాగం పరారీలో ఉన్న నిందితుడిని 2 రోజుల్లోనే జల్లెడ పట్టి పట్టుకున్నారు. అయితే అరెస్టు సమయంలో రియాజ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో అతడిని జీజీహెచ్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ఈ క్రమంలో ఆస్పత్రి నుంచి తప్పించుకునేందుకు రియాజ్ ప్రయత్నించారు. పోలీసు సిబ్బందిపై దాడి చేసి వారి వద్ద ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పులు జరపగా.. రియాజ్ బుల్లెట్ గాయాలకు మృతి చెందాడు.అనంతరం జీజీహెచ్ దవాఖాన మార్చురీలో సోమవారం అర్ధరాత్రి రియాజ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయ్యింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు బోధన్ రోడ్డులోని స్మశాన వాటికలో తెల్లవారక ముందే మృతదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు.

# మందమర్రిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం





**సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం..**
**పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం..**
**బెల్లంపల్లి ఏసిపి రవికుమార్**

**మందమర్రి,అక్టోబర్21(సూర్యరేఖ)** సమాజ భద్రతకు ప్రతీకగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ అన్నారు.మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం,సాయుధ పోలీసులు "శోక్ శ్రస్త్" నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. పోలీస్ అధికారులు సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ...దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారని,సంఘ నిరోధక శక్తులతో పోరాడి విరోచితులైన పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని,వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని వివరించారు.విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా,వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు.దేశంలో శాంతి భద్రతలు అదుపులో



ఉన్నప్పుడే ప్రజలు సుఖసంతులతో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్ తాండూరు సిఐ దేవయ్య,సబ్ డివిజన్ ఎస్సైలు మందమర్రి ఏఎస్ఐలు,సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవర వంశీ రాజకీయ,వ్యాపార రంగాల్లో పురోగతి సాదించాలి







**మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ.**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 21(సూర్యరేఖ)**హిందువులకు అత్యంత ముఖ్యమైన పండుగల్లో దీపావళి ఒకటి,దీపావళి పర్వదినంను పురస్కరించుకొని తాతల నుండి తండ్రికి,తండ్రి నుండి వీరికి వచ్చిన వ్యాపారం యువనాయకుడు భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ కొనసాగిస్తూ వారి వ్యాపార సముదాయంలో దీపావళి సందర్భంగా లక్ష్మీదేవి పూజలు శస్త్ర ప్రకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రాజకీయ నేతల్లో మేటి నాయకుడు,భారతీయ జనతా పార్టీకి కురువృద్ధుడు,వివిధ హొదాలు నిర్వహించిన నాయకుడు హిమాచల్ ప్రదేశ్ హర్యానా రాష్ట్రాల కు గవర్నర్ గవర్నరుగా పనిచేసిన బండారు దత్తాత్రేయ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ...దేవర వంశీ రాజకీయ వ్యాపార రంగాల్లో పురోగతి సాదించాలని కోరుకున్నారు. వేద పండితుల రాజకీయ ధురంధరుల కుటుంభం సభ్యుల ఆశీర్వాదాలు దేవర వంశీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ రాజకీయేతర నాయకులు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల త్యాగాలకు ఘన నివాళులు

**భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్**
**కె.రాజ్ కుమార్ రెడ్డి**

**నారాయణపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** ప్రజల రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమరవీరులను దేశం ఎప్పటికీ మరువదని, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు.మంగళవారం జరుపుకుంటున్న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా ఆయన ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..."శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పిం చిన పోలీసు అమరవీరుల త్యాగం అపారమైనది.వారి ధైర్యసాహసాలు, అంకితభావం నేటి తరం పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేసే ప్రతి పోలీసు సిబ్బంది పట్ల సమాజం కృతజ్ఞతతో ఉండాలని ఆయన సూచించారు. అనంతరం అమర వీరులకు టుంబాలకు ఫౌండేషన్ తరపున సానుభూతి తెలియజేస్తూ,వారి సేవలకు గుర్తింపుగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. పోలీసు వ్యవస్థ సమాజశాంతి స్థాపనలో కీలక భూమిక పోషిస్తోందని ఆయన ప్రశంసించారు.



## మాజీ మంత్రి కేటీఆర్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన..నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,అక్టోబర్21(సూర్యరేఖ)**మాజీ మంత్రి కేటీఆర్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నివాసానికి వెళ్ళి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి వారి కుటుంబసభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి తేనీటి విందును స్వీకరించారు,నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,బీఆర్ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శశిధర్ రెడ్డిలు ఉన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీస్ దాడులు..

**ఎనిమిది మంది అరెస్టు..**




**కొల్చారం,అక్టోబర్21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విశ్వసనీయమైన సమాచారం ఆధారంగా మెదక్ జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు చేగుంట గ్రామం పరిధిలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు.ఈ దాడిలో మొత్తం 8మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుండి రూ.58,060నగదు మరియు 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులను,స్వాధీనం చేసిన వస్తువులను చేగుంట పోలీస్ స్టేషన్కు అప్పగించి,కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, మాట్లాడుతూ... జూదం వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి తెలిపారు.

## ఎడ్యుకాన్ 2025 అవార్డ్ కు ఎంపికైన భారతి హైస్కూల్..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్21(సూర్యరేఖ)** మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్,స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వారు ఎన్ఐఎస్ఎ ఎపిపియుఎస్ ఎంఎ ట్రస్మా సంస్థల లీడర్లతో కలిసి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుతున్న విద్య బోధనలను పర్యవేక్షించి నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాలలను ఎంపిక చేసిన వాటిల్లో కార్వాన్ రాంసింగ్ పురా ప్రాంతంలోని భారతి హైస్కూల్ ఎంపిక కావడం ఆనందంగా ఉందని భారతి హైస్కూల్ కరస్పాండెంట్,ట్రాస్మా అసిఫ్ నగర్ మండల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి రామ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...1999 నుండి ఇప్పటి వరకు మూడు దశాబ్ధాలుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలకు గాను అవార్డుకు ఎంపికైనట్లుగా రామ్ కుమార్ తెలిపారు.ఈ నెల 23న విశాఖపట్నంలో బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్ వారు నిర్వహిస్తున్న కార్యక్రమంలో అవార్డును అందుకుంటానాని కొత్తపల్లి రామ్ కుమార్ తెలిపారు.

## కుటుంబంతో సతీష్ బాడ్ల దీపావళి పండుగ వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్21(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ వాల్మీకినగర్ లో గల భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల నివాసంలో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం దీపావళిని పురస్కరించుకుని సతీష్ బాడ్ల సతీమణిరేఖ బాడ్ల కుటుంభ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి,బాణసంచా కాల్చి దీపావళి పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సతీష్ బాడ్ల మాట్లాడుతూ... దేశ,రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో ఘనంగా విశేష పూజలు,అన్నదాన వితరణ





**ఉప్పల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో అశ్వియుజా మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంతచారి,రాజగోపాలచారి, శ్రీనివాస్ పవన్,చోల్లేటి బ్రహ్మచారి, శ్రీధరచారి, పలేర్ల గోపి,సతీష్,శ్రీనివాస్,శ్రీనివాస్ శర్మ,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్పేట్ హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,పాలకూర్ల శ్రీనివాస్, ప్రవీణ్, కృష్ణరెడ్డి, జగన్, యాపురం శ్రీనివాస్ గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి నర్సింహా చారి తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు తురాయి దాస్ మహేష్ జగన్ బిక్షపతి,రామ్ ప్రకాష్ గోపి చారి పసుపు లేటిరమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి సాయికుమార్ గౌడ్ పాపయ్యగౌడ్ రాజు సందీప్ మహేష్ కుమార్ భవాని శంకర్ లక్ష్మణ్ సంతోష్ కుమార్ బంటి శ్రీను శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్ వెంకటేష్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి గోల్కొండ జిల్లా కార్యదర్శిగా శివ యాదవ్.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ విస్తరణలో భాగంగా నగర కమిటీ గోల్కొండ జిల్లా కమిటీని విస్తరించింది.ఇందులో భాగంగా గోల్కొండ జిల్లా కమిటీ కార్యదర్శిగా కార్యదర్శిగా శివయాదవ్ నియమితులైనారు.ఈ సందర్భంగా కార్యదర్శి శివ యాదవ్ మాట్లాడుతూ...అధిష్టానం పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో కార్యక్రమాలను విజయ వంతం చేస్తానని అన్నారు.ప్రపంచానికి ఆదర్శనంగా ఉంటూ,దేశాన్ని పటిష్ట పరుస్తూ,ముందు చూపుతో పాలనా సాగిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేయడానికి పాటు పడతానని కార్యదర్శి శివయాదవ్ అన్నారు

## కాలభైరవ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** అమావాస్య సందర్భంగా ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవస్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఆ కాల భైరవస్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు పిల్లి నాగరాజు,జెట్టా కిషోర్, నిరంజనాచారి,ఆలయ కమిటీ సభ్యులు వినోద్ రెడ్డి, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లాపూర్ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** దీపావళి పండుగ సందర్భంగా మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని యాదవ సోధరసోదరీమణులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... యాదవరాజులు పరిపాలించిన నాటి నుండి హైదరాబాద్ లో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఏ కష్టం వచ్చినా నమ్మినవారికి అండగా ఉండటం యాదవ సోదరుల లక్షణం అని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరవాత సదర్ ను రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని,కోరిన వెంటనే దానికి ముఖ్యమంత్రి అంగీకరించారని చెప్పారు. కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ పెద్దలు మల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్ పల్లి సెంట్రింగ్ యూనియన్ నూతన భవనానికి లక్ష రూపాయల విరాళం

**అందజేసిన ఇద్దరు గుత్తేదారులు**



**రాజేంద్రనగర్,అక్టోబర్21(సూర్యరేఖ)** సెంట్రింగ్ యూనియన్ భవనానికి ప్రతి గుత్తేదారు ఆర్థిక సహాయంతో పాటు సేవ కార్యక్రమాలలో సహకరించాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు అడికె మల్లేష్ పేర్కొన్నారు.మంగళవారం సెంట్రింగ్ కార్యాలయంలో అమావాస్య సమావేశం నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు ఆడికె మల్లేష్ మాట్లాడుతూ...టీఎన్జీవోస్ కాలనీలో నిర్మిస్తున్న సెంట్రింగ్ యూనియన్ కార్యాలయం నిర్మాణానికి సుమారు రూ.20 లక్షల నిధులు అవసరమని అన్నారు.యూనియన్లో సుమారు 100 మంది సభ్యులు ఉన్నప్పటికి ప్రతి ఒక్కరు తోచిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు. కార్యాలయంలో చిట్టీల రూపంలో వచ్చిన ఆదాయాన్ని కార్యాలయం నిర్మాణానికి ఉపయోగిస్తున్నామని తెలిపారు.ఇద్దరు గుత్తేదారుల యం.రమేష్ మరో గుత్తేదారు గద్దె యాదగిరి,లు ఇద్దరు కలిసి తమ వంతుగా చెరో 50వేల చొప్పున లక్షరూపాయలను అధ్యక్షుడు ఆడికె మల్లేషకు అందజేశారు.అందరి సహకారాలతో తొందరలోనే నిర్మాణం పూర్తి చేస్తామని అధ్యక్షులు అన్నారు. నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన వారిని అధ్యక్షులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అడికె మల్లేష్, ఉపాధ్యక్షులు ఎస్.శంకరయ్య జాయింట్ సెక్రటరి ఎం.దేవప్ప కోషాధికారి ఎస్.బాల్రాజ్,ఆర్గనేజింగ్ సెక్రటరి పి.అశోక్ బి.ధన్రాజ్ ఎ.శంకర్ యం.దర్శన్, సిహాద్రి టి.శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులుగా డిజ్వర్ సింగ్.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులుగా డిజ్వర్ సింగ్ నియమితులైనారు.ఈ సందర్భంగా డిజ్వర్ సింగ్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటి పరిస్కారం దిశగా పనిచేస్తూ బీజేపీని ప్రజలకు చేరువ చెయ్యాలనే న్యాయకత్వ ప్రయాణంలో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు.బీజేపీ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో కార్యక్రమాలను విజయవంతం చేస్తానని అన్నారు.ప్రపంచానికి ఆదర్శనంగా ఉంటూ,దేశాన్ని పటిష్టపరుస్తూ,ముందు చూపుతో పాలనా సాగిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీని బలోపేతం చేయడానికి పాటు పడతానని డిజ్వర్ సింగ్ అన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని ఉప్పల్ ,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి బూపతిరెడ్డిలు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వేం నరేందర్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్, బూపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.

## తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ గౌడ్ కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్21(సూర్యరేఖ)**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.దీపావళి పండుగ సందర్భంగా మహేశ్ గౌడ్ ని వారి స్వగృహంలో మంగళవారం కలిసి ఘనంగా సత్కరించిన పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,నర్సరెడ్డి బూపతి రెడ్డి,లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మల్లాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్న కప్పర సాయికిరణ్ గౌడ్




**ఉప్పల్,అక్టోబర్ 21(సూర్యరేఖ)** మల్లాపూర్ లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సమ్మేళనంలో యాదవ సంఘం ఆహ్వానం మేరకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని యాదవ సంఘం ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.సదర్ సమ్మేళన నిర్వహించిన యాదవ సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి..



**నిజాంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో గ్రామానికి చెందిన దశరథం కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించడం జరిగింది.అనంతరం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ జీఎస్టీ వల్ల వివిధ వస్తువుల మీద తగ్గిన ధరల గురించి గ్రామస్తులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుచంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,డిష్ మెంబెర్ శ్రీనివాసరెడ్డి, ప్రణయ్ సంజీవు మహంకాళి నవీన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వాల్యూపిచ్ మేంజింగ్ డైరెక్టర్ కిరణ్ మృదులను శుభాకాంక్షలు తెలిపి మేనేజింగ్ డైరెక్టర్ బండి లక్ష్మణ్




**బెల్లంపల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** దీపావళి పర్వదినం సందర్భంగా జటాయు కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చైర్మన్ బండి లక్ష్మణ్,వాల్యూపిచ్ గ్రూప్ డైరెక్టర్ కిరణ్ మృదులను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలు అంశాలు చర్చించబడ్డాయి.వాల్యూపిచ్ సంస్థ ప్రస్తుతం బెల్లంపల్లి ప్రాంతం లో సుమారు 1000మంది యువతకు ఉపాధి కల్పించే ప్రణాళికపై పనిచేస్తోంది అని కిరణ్ మృదులు తెలిపారు.బండి లక్ష్మణ్ మాట్లాడుతూ. 1000 మార్ట్స్ ఓపెన్ చేసి యువతకు అవకాశం కల్పించాలని ఆలోచనతో సమస్త ముందుకు సాగుతుందని ఆ దిశగా మాఆలోచన విధానం తీసుకు వెళ్తున్నామనిఈ సందర్భంగా వారు తెలిపారు.బెల్లంపల్లి యువతకు అవకాశాలు లభించేలా జటాయు కాస్మెటిక్స్ సంస్థ తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఇరు సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు పంచుకుంటూ స్థానిక అభివృద్ధి,ఉపాధి అవకాశాల దిశగా కలిసి ముందడుగు వేయాలని నిర్ణయించారు

## పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలు చిరస్మరణీయం బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు




**బెల్లంపల్లి,అక్టోబర్21(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ మంగళవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు,విద్యార్థులు, పోలీసు సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ…శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు.వారు చూపిన ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ”అని పేర్కొన్నారు.పోలీసులు సమాజంలో శాంతి, భద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రజల సహకారమే పోలీసు వ్యవస్థకు బలం అని ఆయన అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ,ర్యాలీ ముగింపు సందర్భంగా ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు.

## కోటకొండలో శ్రీమిత్ర 4టన్ రైస్ మిల్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**నారాయణపేట,అక్టోబర్21 (సూర్య రేఖ)** నారాయణపేట మండలం,కోట కొండ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా జరగనున్న శ్రీమిత్ర 4టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవానికి అంద రూ ఆహ్వానితులే అని శ్రీమిత్ర రైస్ మిల్ యజమానులు పీర్ మైనుద్దీన్, సుధాకర్ భీమేష్,లు తెలియజేశారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గల రైతులు ప్రజలు తప్పక ఈకార్యక్ర మానికి హాజరు కావాలని రైస్ మిల్లు యాజమాన్యం కోరారు.

# ఘనంగా నరకాసుర వధ

**నరకాసురుడి భారీ ప్రతిమ దహనం**

**మందమర్రి,అక్టోబర్21(సూర్యరేఖ)**అధర్మం మీద ధర్మం సాధించిన విజయాన్ని తెలిపే ప్రసిద్ధ ఇతిహాస ఘట్టం నరకాసుర వధను పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో గల శ్రీవన దుర్గదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం రాత్రి భక్తి,సంస్కృతి, సమాజ ఐక్యతకు చిహ్నంగా భారీ నరకాసుర విగ్రహాన్ని పటాకులతో దహనం చేశారు. నరకాసురుడు భూమాతకు కుమారుడు,ఆయన అహంకారంతో దేవతలను బాధించడంతో భూదేవి అవతారమైన సత్యభామా,శ్రీకృష్ణునితో కలిసి అతన్ని వధించింది.ఈ సంఘటనను స్మరించుకోవడానికే నరక చతుర్దశి సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి దీపావళిని జరుపుకుం టారని పురాణాలు చెబుతాయి.ఈ కార్యక్రమంలో



కమిటీ సభ్యులు,పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు,



మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి పండుగ వేడుకలు






**దీపావళి సందర్భంగా కొండెక్కిన పూల పండ్ల ధరలు**

**నిజాంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో దీపావళి పండుగను పురస్కరించుకొని మార్కెట్లో పూల ధరలు కొండెక్కాయ్.లక్ష్మీ పూజలు సందర్భంగా పూలు పండ్లు ఎక్కువ ధరతో విక్రయిస్తున్నారు.కిలో బంతిపూలు రూ.160 నుండి రూ.120 రూపాయలకు విక్రయించగా డజనుకు అరటి పండ్లురూ.120 అలాగే టపా కాయలు కూడా కిలోరూ.699 విక్రయిస్తున్నారు.అయినా జనాలు తగ్గేది లేదంటూ పూలను పండ్లను టపాకాయలు కొనుక్కొని తీసుకెళ్తున్నారు.

**ఘనంగా దీపావళి పండుగ వేడుకలు..**

మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం దీపావళి పండుగను పురస్కరించుకొని వాణిజ్య వ్యాపార సంస్థల యజమానుదారులు వరలక్ష్మి పూజలు ఘనంగా చేపట్టారు.ఈ మేరకు మండల కేంద్రంలో దుకాణ దారులు దుకాణాలను విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేసి వరలక్ష్మీ అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు డబ్బులను సమర్పించి టపాకాయలను పేల్చి సంబరాలను జరుపుకున్నారు.వరలక్ష్మీ అమ్మవారికి దీపాలంక రణలతో పూజించినట్లయితే లక్ష్మీ కటాక్షం పొందు తారని నమ్మకంతో పూజలు నిర్వహిస్తుంటారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో భాగస్వాములు కావాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/




**నారాయణపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం”తెలంగాణ రైజింగ్ విజన్- 2047”అంశాలతో డాక్యుమెంటు ను రూపొందిస్తున్నదని,ఈ సర్వేలో ఉద్యోగులు,అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈవిజన్2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు.అక్టోబర్ 10వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు,ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14వ,తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.ఈనెల 25 వతేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈసర్వే లింక్ ను,క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని,ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు.ఈ సర్వేలో పాల్గొనేందుకు అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

## ఎడ్యుకాన్ 2025 అవార్డ్ అందుకోనున్న బీరప్పగారి గాలయ్య



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్21(సూర్యరేఖ)** మల్లా బ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్,స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వారు ఎడ్యుకాన్ 2025 అవార్డ్లో ఆంధ్రప్రదేశ్,తెలంగాణకు చెందిన ప్రఖ్యాత మరియు ప్రభావవంతమైన స్కూల్ లీడర్లతో కలిసి పలు పాఠశాలల్లో జరుగుతున్న విద్య బోధనను పర్యవేక్షించి నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్న పాఠశాలలను ఎంపిక చేసి ఎక్స్పో సమ్మిట్ 2025 అవార్డుకు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్(ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి,కరస్పాండెంట్ పర్యవేక్షణలో జియాగూడ ప్రాంతంలో గత 38 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యను అందిస్తూ కొనసాగుతున్న విఘేశ్వరా ఉన్నత పాఠశాల ఎంపిక కబడినది. విశాఖపట్నంలోని ఫెయిర్ ఫీల్డ్ మారియట్ ఫంక్షనల్ హాళ్ల యందు23 అక్టోబర్ చేసిన కార్యక్రమంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసి యెషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి,విఘేశ్వరా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య ఎడ్యుకాన్ 2025 అవార్డ్స్ అందుకోనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీరప్పగారి గాలయ్య మాట్లాడు తూ…జియాగూడ లక్ష్మినరసింహ్మానగర్ ప్రాంతంలో గత 38 సమత్సరాలుగా సేవాదృపడంతో అలుపెరుగకుండా విద్యార్థులకు విద్యను అందిస్తూ కొనసాగుతున్న విఘేశ్వరా ఉన్నత పాఠశాల ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.తమ కృషికి ఫలితంగా ఎడ్యుకాన్ 2025 అవార్డ్స్ రావడంతో రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తాన్నని బీరప్పగారి గాలయ్య పేర్కొన్నారు.

సూర్య

బుధవారం 22 అక్టోబర్ 2025

# క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**



**నారాయణపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూ ట్ హైదరాబాద్ ద్వారా ఈ నెల 24న,కోస్గి సామాజిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించే ఉచిత క్యాన్సర్ స్క్రీనిం గ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నారాయణపేట జిల్లా లోని కోస్గిసామా జిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించి ఉచిత క్యా న్సర్ శిబిరం నిర్వహణ పై కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి,వైద్య శాఖ అధికారులతో ఆమె సమీక్షించారు.ఈనెల24న ఉదయం 9 గంట ల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యులు వస్తారని,శిబిరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్,మహిళలకు పీఏపీ స్మెర్,క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్,మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ,అల్ట్రా సౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ,డిజిటల్ ఎక్స్ రేఛాతీ నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిం చబడతాయని కలెక్టర్ తెలిపారు.శిబిరానికి ఇద్దరు మహిళా వైద్యులు ఇద్దరు పురుష వైద్యులు (రేడి యాలజిస్ట్‌తో సహా) నర్సులు,టెక్నీ షియన్లు హౌస్ కీపింగ్ సిబ్బందితో సహా 13 మంది సహాయక సిబ్బంది తో వస్తారన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకు నే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు.ఎలాంటి లక్షణాలు కనిపించక పోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహద పడుతుందని,ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీవెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖతో సమన్వయంతో ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ క్రష్ గదిని కలెక్టర్ పరిశీలించారు.వర్కింగ్ ఉమెన్స్ పిల్లల కోసం మోడల్ క్రష్ గదిని ఎంతో సుందరంగ ముస్తాబు చేశారు.అనంతరం కలెక్టర్ కోస్గి పట్టణంలో నిర్మిస్తున్న అందరి గ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రులస మ న్వయకర్త డా.మల్లికార్జున్,కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నంలో ఎంపీ వంశీకృష్ణ చర్చలు





**దుబాయ్ లోని పారిశ్రామిక వేత్తలతో సమావేశం**

**మందమర్రి,అక్టోబర్21(సూర్యరేఖ)** రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలనే లక్ష్యంతో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దుబాయ్‌లో ప్రముఖ సంస్థలకు చెందిన పెట్టుబడిదారులతో సమావేశమై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల,పెద్దపల్లి జిల్లాలలో అధునాతన మౌలిక సదుపాయాలు ఉన్నాయని,పారిశ్రామిక పెట్టుబడుల కోసం అత్యంత అనుకూలమైన ప్రాంతాలని వివరించారు.బొగ్గు, విద్యుత్,రైల్వే రోడ్లు వంటి మౌలిక వసతులు ఉన్న ఈ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే వేలాది మందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. అలాగే గనులు ఇన్ఫ్రాస్ట్రక్చర్ విద్యుత్ ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ ఎడ్యుకేషన్ హెల్త్ సెక్టార్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ వ్యాపార వర్గాలను ఆహ్వానించారు.తెలంగాణ రాష్ట్రం పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు తక్షణ అనుమతులు, సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్,సులభతర టాక్స్ విధానం వంటి విధానాలను అందిస్తోందని వారికి తెలిపారు. తెలంగాణ రాష్ట్రా అభివృద్ధి అవకాశాలను విస్తరించి ఆధునిక వాణిజ్య వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులతో సహకారం కొనసాగిస్తామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

# కాంగ్రెస్ నేతల పూర్తి మద్దతు..జిల్లా అధ్యక్ష పదవిని బండి ప్రభాకర్ యాదవ్‌కి ఇవ్వాలని డిమాండ్



**బెల్లంపల్లి,అక్టోబర్21(సూర్యరేఖ)** బెల్లంపల్లి మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కి ఇవ్వాలని శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతూ బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ...పార్టీ బలోపేతం,సామాజిక సమీకరణ,పట్టణ స్థాయిలో బండి ప్రభాకర్ యాదవ్ చేసిన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ రామునాయక్,24వ వార్డు మాజీ కౌన్సిలర్ దామెర శ్రీనివాస్,టీఆర్ ఎస్సీ సెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్,20వ వార్డు మాజీ కౌన్సిలర్ గోశిక రమేష్,23వ వార్డు మాజీ కౌన్సిలర్ గుజ్జ రవి,ఐఎన్టీయూసీ ఏరియా కార్యదర్శి సోకల శ్రీనివాస్,ఓబీసీ జిల్లాకో-చైర్మన్ బండి లక్ష్మణ్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అరకొండ మొండి, బ్లాక్ కాంగ్రెస్ సెక్రటరీ దాసరి రాజలింగు,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వెంకట్ యాదవ్ పట్టణ మైనార్టీ నాయకుడు మీర్జా ఖదీర్ బేగ్,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయి కుమార్ యాదవ్,కేశబోయిన అఖిల్,మాజీ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలుక ఆకాష్,గద్దల కుమార్, నాగనవేణి ఐలయ్య నాగనవేణి చంద్రయ్య, ఎండి సలీం కృష్ణమూర్తి రాజయ్య మాచర్ల గట్టయ్య, నాగనవేణి నరేష్ ఎలాకుర్తి వెంకటేష్ అమ్ముల శ్రీనివాస్ ,మాచర్ల శ్రావణ్,మాచర్ల సన్నీ,మాచర్ల బబ్లు జహంగీర్ మహంకాళి బాపు,గదేశీ కమల్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,అక్టోబర్ 21 (సూర్యరేఖ)** విధి నిర్వహణ లో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయక మని అన్నారు.ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని,చిత్తశు ద్ధి,నీతి, నిజాయితీతో పని చేయాలని,పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి(అడ్మిన్)శ్రీనివాస్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు,సిపి ఓ,స్పెషల్ పార్టీ,ఏ.ఆర్.సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఫలితాలలో డీఎస్పీ పోస్ట్ కు ఎంపికైన ప్రభాత్ రెడ్డి..



**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పి పోస్టుకు మెదక్ జిల్లాలోని కొల్చారం తాహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రభాత్ రెడ్డి ఎంపికయ్యారు.ఆయనను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్,తహసిల్దార్ శ్రీనివాస చారిలు మంగళవారం కొల్చారం తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు..పెద్ద శంకరంపేట మండలం మూసాపేట గ్రామానికి చెందిన శశిరేందర్ రెడ్డి పావని దంపతుల కుమారుడు ఈ. ప్రభాత్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో డి.ఎస్.పి ఉద్యోగం సాధించాడు.గత తొమ్మిది నెలల క్రితం విడుదలైన గ్రూప్ 4 ఫలితాలలో జూనియర్ అసిస్టెంట్గా ఎంపికై 9నెలలుగా కొల్చారం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. కాగా ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాలలో డిఎస్పీ ఉద్యోగం సాధించడంతో మంగళవారం ఆర్డీవో మైపాల్ ఆధ్వర్యంలో కొల్చారం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.


## చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి



**నారాయణపేట,అక్టోబర్ 21(సూర్యరేఖ)** తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటువంటి 100 శాతం సబ్సిడీతో ఉచిత చేపపిల్ల ల పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిలుగా "డా"చిట్టెం పర్ణికారెడ్డి ఎమ్మెల్యే నారాయణపేట విచ్చేయుచున్నారు. జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షులుఎ.కాంత్ కు మార్ అధ్యక్షతన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్య క్రమం బుధవారం ఉదయం 10:30 గంటలకు కొండారెడ్డి పల్లిచెరువు దగ్గర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ పత్రికా విలేకరుల తో మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా బుధవారం కొండారెడ్డి పల్లె చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఏ.కాంత్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహనాయుడు,జిల్లా డైరెక్టర్లు తలారి వెంకటేష్ ఎదురింటి శ్రీనివాసులు పెద్ద విజయకుమార్ దండు ఉషనప్ప సరోజ ఆనంద్ హనుమంతు పి.ఆంజనేయులు రామకృష్ణ మత్స్య సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానానికి మించినదానం మరొకటి లేదు





అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,అక్టోబర్21(సూర్యరేఖ)** అన్నదానం చేసి సాటి మనిషి ఆకలి తీర్చాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ పరిధిలోని పోచమ్మ దేవాలయంలో అన్నప్రసాదాన్ని దాతల సహకారంతో మొదలుపెట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముఖ్యఅతిథిగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.దాతలకు దేవాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్న ప్రసాదంలో పాల్గొన్న భక్తులకు కొలిచేవారికి కొంగు బంగారంగా నిలిచిన పోచమ్మ తల్లి చుట్టుపక్కల ప్రాంతాల నుండి తండోప తండాలుగా వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించి పసుపు,కుంకుమలు సమర్పించి అమ్మవారి మొక్కును తీర్చుకోవడంతో పాటు చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలను చల్లగా చూడాలని అన్నప్రసాదంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని అన్నారు.ఆకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెట్టి నిరుపేదలకు సేవ చేయడం గొప్పవిషయమన్నారు.పేదలకు అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడం వారి నిస్వార్థ సేవకు అద్దం పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సెంట్రింగ్ శంకర్,మల్లేష్ మల్లు,ఆవుల కృష్ణ,బాయికాడి అంజి,మొగిలి శ్రీశైలం,గుండప్ప రాజ్ కుమార్ మహేష్ గడ్డమీది కిష్టప్ప,పోతరాజు మల్లేష్ భాగ్యమ్మ సత్య కుమారి మహేశ్వరి,రఘు కురుమప్ప ఫ్రూట్ సాయి ఉప్పరి వాసుదేవ్,ఉప్పరి రాజు సెంట్రింగ్ సాయి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడంలో వైఫల్యం చెందుతున్న బిజెపి నాయకత్వం

ఆవేదన చెందుతున్న కిందిస్థాయి కార్యకర్తలు

**రాజేంద్రనగర్,అక్టోబర్21(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లాలో బీజేపీ కార్యకర్తలను పట్టించుకోవడంలో జిల్లా నాయకత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో కొంత మంది కార్యకర్తలు పలు అనారోగ్య సమస్యలతో మృతి చెందారు.అయితే కనీసం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భరోసా కల్పించడంలో పార్టీ నాయకత్వం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని కార్యకర్తలు,ప్రజలు ఎత్తిచూపుతున్నారు. జిల్లా శాఖ ఇటీవల కాలంలో రాజేంద్రనగర్ డివిజన్ లో కార్యకర్తలు పలు అనారోగ్య సమస్యలతో చనిపోయిన వారిని పరామర్శించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు బ్రతికున్న సమయంలో పార్టీకి సేవలు అందించేలా పావులు కదిపి వారు చనిపోయాక కనీసం వారి కుటుంబ సభ్యులను పట్టించుకోవడం లేదని ఆవేదనకు గురవుతున్నారు.బ్రతికి ఉన్నన్ని రోజులు పార్టీ కోసం సేవలు చేయించుకొని ఇప్పుడు కార్యకర్తలను విస్మరిస్తున్నారని కార్యకర్తలు చర్చించుకుంటు న్నారు.పార్టీ కండువా కప్పుకొని చనిపోయిన కార్యకర్తలను గాలికి వదిలేసిన జిల్లాధ్యక్షులు అడపా దడపా చేవెళ్ల ఎంపీ,మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డిలు వచ్చి



కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇస్తున్నారు.తాజాగా డివిజన్ మాజీ అధ్యక్షులు జి.బాబురావు, జిహెచ్ఎంసి ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లలో పార్టీని విజయపథంలో నడిపించిన జి.బాబురావు గత నెల రోజులుగా తలలో రక్తం గడ్డ కట్టి నెల



రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ కనీసం ఫోన్ చేసి ఇంత వరకు పరామర్శించలేదు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో పార్టీకి కష్టాలు తప్పవని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# అంత్యక్రియలకు వెళ్లి మృత్యు ఒడిలోకి..!

మంజీరలో స్నానానికి వెళ్ళి ఇద్దరు మృతి..
మృతుల్లో పదవ తరగతి విద్యార్థి..
అందురు చూస్తుండగానే ప్రమాదం..
పేరూర్ లో విషాదం

**మెదక్,అక్టోబర్21(సూర్యరేఖ)**మహిళా అంత్యక్రియలకు వెళ్ళి..మంజీరలో స్నానం చేసేందుకు ఇద్దరు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన మెదక్ మండలం పేరూర్ లో మంగళ వారం జరిగింది.గ్రామస్తుల కథనం మేరకు పేరూర్ కు చెందిన చింతకింది అంజమ్మ మృతి చెందింది.ఆమె అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు.గ్రామ శివారులో ఉన్న స్మశాన వాటిక వద్ద అంత్యక్రియలు నిర్వహించగా అక్కడే ఉన్న మంజీరానదిలో స్నానం చేసేందుకు పదవతరగతి విద్యార్థి హరికృష్ణ (16)తో పాటు అదే గ్రామానికి చెందిన చింతకింది భీమయ్య(48)ఇద్దరు కలిసి వెళ్ళారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా నదిలో పుష్కలంగా నీరు చేరింది.నీటి లోటు గ్రహించిన ఇద్దరు నది మధ్యలోకి వెళ్లి స్నానం చేందుకు వెళ్ళారు.అక్కడ లోతుగా గుంతలు ఉండడంతో అందులో మునిగిపోయారు.నది మధ్యలోకి వెళ్ళడం మూలంగా ప్రమాదం జరిగిన



వెంటనే ఎక్కడికి వెళ్లేందుకు అక్కడే ఉన్నవారికి సాద్యం కాలేదు.దీనితో ఊపిరాడక ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.అంత్యక్రియలు వెళ్లి అందరితో కలిసి స్నానం చేసి ఉంటే ప్రమాదం జరిగేది కాదని మృతుడి కుటుంబికులు బోరున



విలపించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను ఒడ్డుకు తీసి పోస్టుమార్ధం కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు

## ఘనంగా దీపావళి వేడుకలు



**నాగల్ గిద్ద,అక్టోబర్ 21(సూర్యరేఖ)** దీపావళి వేడుకలను సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీ దేవిపూజలు నిర్వహించడంతోపాటు బాణసంచ కాలుస్తూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు దీపావళి అందరూ సంతోషంగా జరుపుకోవాలి..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్21(సూర్యరేఖ)** దీపావళి పండుగ అంటే అందరికీ ఇష్టమేనని,చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని గోషామహల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సోమరాజ్ సింగ్ కోరారు.గోషామహల్ డివిజన్ లో సోమరాజ్ సింగ్ అతని భార్య సారికా సింగ్,కుమార్తె నుపుర్ సింగ్ చంద్రకిరణ్,లతో కలసి బస్తీ పిల్లలకు మిఠాయిలు,టపాసులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సోమరాజ్ సింగ్ మాట్లాడుతూ...ప్రతీ ఏటా ఎంతో వైభవంగా,ఘనంగా జరుపుకునే పండుగల్లో దీపావళి ఒకటని దీపావళి నాడు లక్ష్మీదేవి మీ ఇంటికి రావాలని,జీవితంలో వెలుగు పూలు వికసించాలని కోరుకుంటున్నానని వారివారి కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన డిజిపి.



**కామారెడ్డి,అక్టోబర్21(సూర్యరేఖ)**రౌడీ షీటర్ రియాజ్ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ని ఈనెల17న హత్య చేసిన విషయం తెలిసింది అయితే మంగళవారం డీజీపీ శివాధర్ రెడ్డి కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ప్రమోదు చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం ప్రమోద్ తల్లి భార్య పిల్లలతో పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఆయన సోదరితో కూడా మాట్లాడారు ప్రమోద్ మృతితో తమ కుటుంబం రోడ్డున పడిందని ప్రమోద్ పిల్లలు ఇంకా చిన్నగా ఉన్నారని ప్రమోద్లేని జీవితాన్ని తాము ఊహించుకోవడానికి భయంగా ఉందని ప్రమోద్ తల్లి భార్య ఆవేదన వ్యక్తం చేశారు.మృతి చెందిన ప్రమోద్ ను తిరిగి తీసుకురాలేమని మీ కుటుంబానికి ఎలాంటి కష్టం కలగకుండా పోలీస్ డిపార్ట్మెంట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని డిజిపి శివధర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ప్రభుత్వం తరపున పోలీస్ డిపార్ట్మెంట్ పోలీస్ సంక్షేమ సంఘం తరపున ఏం సహాయం అందిస్తారు.అన్నది విషయాన్ని డీజీపీ ప్రమోద్ కుటుంబ సభ్యులకు వివరించారు భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న స్థానికంగా ఉండే సిపిని కలవాలని పూర్తి పోలీసుశాఖ మీ కుటుంబానికి అందంగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని డిజిపి ప్రమోద్ కుటుంబ సభ్యులకూ తెలిపారు

## ఏరుగట్లలో సంబరాలు చేసుకున్న ప్రజలు.




**కామారెడ్డి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ను పోలీసులు ఎన్కౌంటర్ చేయడంతో ఏరుగట్ల మండల కేంద్రంలోని యువకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి తపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. న్యాయం జరిగిందని వాట్సాప్ నిజామాబాద్ పోలీస్ అంటూ యువకులు నినాదాలు చేశారు. నిజామాబాద్ పోలీస్ శాఖ సాయి చైతన్య వంటి అధికారులు ధైర్యంగా వ్యవహరించారని నేరానికి తగిన శిక్ష అమలు అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం యువకులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

# వార్డెన్ ను వేధించిన అధికారిపై చర్యలు చేపట్టాలి




**టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి**

**మంచిర్యాల,అక్టోబర్21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ రాజగోపాల్ ను వేధింపులకు గురి చేసిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు.హాస్టల్ పిల్లల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన బిల్లులను మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేయడమే,కాకుండా వ్యక్తిగతంగా అవమానపరస్తూ తీవ్రంగా మనోవేదనకు గురి చేసిన అధికారి వేధింపులు తట్టుకోలేక శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన హాస్టల్ వార్డెన్ రాజగోపాల్ కు తక్షణమే న్యాయం చేయాలని శ్రీహరి కోరారు.బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. పిర్యాదుపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా,ఇదే విషయమై వసతి గృహాల సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ ఉపసంచాలకులు దుర్గాప్రసాద్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ యూనియన్ మంచిర్యాల జిల్లా కోశాధికారి ఎ.సతీష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు రామ్ కుమార్, తిరుపతి,జాయింట్ సెక్రటరీ సురేందర్ పబ్లిక్ సెక్రటరీ యూసుఫ్ రాజేందర్,మంచిర్యాల యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్,అజయ్ ప్రశాంత్ విజయ, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ సభ్యులు గంగారం,సంజీత్ రావు జిల్లా వసతిగృహాలు సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు మోహ్సిన్ కార్యవర్గ సభ్యులు ధర్మానంద్ గౌడ్ కుమార్ సునీత కిషోర్ సుభద్ర సుధాలక్ష్మి జయశంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం

**భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది..**
**కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**




**కొల్చారం అక్టోబర్21(సూర్యరేఖ)** గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్ల దాకా కోసేవారు. రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు.అయితే ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి.పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు.హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళ్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలను తగలబెడుతున్నారు.దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముంది,ఎట్టి పరిస్థితుల్లోనూ వరికొయ్యలను తగులబెట్టొదు కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది.వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదు. కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమిసారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది.ముఖ్యంగా పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు,రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. దీంతో పంట దిగుబడి సరిగా రాదు. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి.పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు,నెమళ్లు,తొండలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది. దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోవడంతో పర్యావరణానికి హాని కలుగుతుంది.ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు, కల్లాల దగ్గరే ఉన్న ధాన్యం కాలిపోయి ప్రమాదమూ ఉంది.

**-పొలాన్ని కలియ దున్నితే కలిగే లాభాలు..**

కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5నుంచి 10శాతం వరకు అధికంగా వచ్చే అవకాశముంది.దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి.ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుంది.సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమిని చౌడు బారడం నుంచి తప్పించడమే కాక భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల నీటి నిలువ చేసుకునే సామర్థ్యం పెరిగికలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను వరకు ఎరువు తయారవుతుంది మొక్కలకు2 శాతంనత్రజని (యూరియా)4శాతం ఫాస్ఫరస్ అదనంగా అందిస్తుంది.నేలలో కరుగని మూలకాలనూ పంటకు అనుకూలంగా మార్చుతుంది.

**-ఎనిమిది రోజులు ముందుగా దున్నాలి..**

చాలామంది రైతులు వరినాటు వేసే సమయంలో మొదటిసారి దున్నుడుకు,రెండోసారి దున్నుడుకు మధ్య నాలుగు నుంచి ఐదురోజుల సమయం మాత్రమే తీసుకుంటారు.దీనివల్ల వరికొయ్యలు గడ్డి త్వరగా కుళ్లిపోవు.ఇలాంటి సమయంలో పశువులను అందులో వదిలితే అటు,ఇటు తిరగడం, పొలంలో పేడ,మూత్ర విసర్జన చేయడం ద్వారా త్వరగా కుళ్లిపోయి భూసారంతోపాటు పంట దిగుబడి 5 శాతం పెరుగుతుంది.లేదంటే అందులోనే కలియదున్ని కనీసం ఎనిమిది రోజుల సమయం తీసుకుని రెండోసారి దున్నాలి.వీలైతే మొదటిసారి రోటోవేటర్‌తో దున్నితే గడ్డి కొయ్యకాలు చిన్న, చిన్న ముక్కలుగా విడిపోయి మరోసారి దున్నినప్పుడు ఎలాంటి సమస్య ఉండదు.దున్నే ముందు ఎకరానికి క్వింటాలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరికొయ్యలు,గడ్డి త్వరగా కుళ్లిపోతాయి. జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

**-వరి కొయ్యలను తగలబెడితే దిగుబడి తగ్గుతుంది..**

వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల గాలి,నేల కలుషితమవుతుంది.పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు మరణిస్తాయి.దీంతో పంట దిగుబడి తగ్గుతుంది.వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఎకరానికి దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది. మురిగిన కొయ్యలు ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుందని కొల్చారం మండలం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు.

# బస్తీ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**మంచిర్యాల,అక్టోబర్21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని హమలివాడ బస్తీ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్.అనిత మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ... జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉపకేంద్రములు, బస్తీ దౌఖానాలు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో బుధ,శనివారం నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.సరైన సమయంలో సరైన మోతాదులో టీకాలు ఇప్పించాలని,అదే విధంగా తల్లులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ముఖ్యంగా కీటక జనిత వ్యాధులు, మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా లాంటివి ప్రభలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.డ్రైడే పాటించాలని,ఇంటి పక్కన ఇంటిలో నీరు నిలువ లేకుండా చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా తల్లి బిడ్డల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని, గర్భవతులను నమోదు ఆసుపత్రులలో ప్రసవాలు, సిజేరియన్లు వద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు.జిల్లాలో నేటి నుండి అయోడిన్ డెఫిసియన్సీ ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కలిగించారు.జిల్లాలో పొగాకు ఉత్పత్తులు, వాటి ద్వారా అనర్థాలు పిల్లలకు మానసిక ఆరోగ్యంలో అవగాహన కలిగించడం చేపట్టాలని కోరారు.వ్యాధులు ప్రబలకుండా అవగాహన కార్యక్రమాలతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య పద్మ,డి పిహెచ్ఎన్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో రోడ్డు దాటుతుండగా కారుఢీ.. ఒకరు మృతి



**రాజేంద్రనగర్,అక్టోబర్ 21 (సూర్య రేఖ)** ఓ కారు డ్రైవర్ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకుంది.రోడ్డు దాటుతున్న వ్యక్తిని గమనించని డ్రైవర్ అతివేగంగా నడపడంతో కారు అతివేగంగా ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్ వద్ద దినకర్ (44)రోడ్డు దాటేందుకు డివైడర్ పైకి ఎక్కడు. కిందకు దిగుతున్న సమయంలో కాలుజారి అతివేగంగా వస్తున్న కారుపై పడ్డాడు.దీంతో దినాకర్ కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు అంబులెన్స్ సహాయంతో ఓ ప్రైవేటు హాస్పిటల్ కు తరలించారు.మార్గమధ్యలోనే దినాకర్ చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కారు డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం ఖాయం.. షబ్బీర్ అలీ



**కామారెడ్డి,అక్టోబర్21(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీ అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన అన్నారు యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రూప్ వన్ గ్రూప్ టు ఉద్యోగాల నియామక పత్రాలు అభ్యర్థులకు అందజేసిందని,ఇప్పటికే 70000 ప్రభుత్వ ఉద్యోగాలు నియమించిందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి భేటీ..



**బెల్లంపల్లి,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మంగళవారం బెంగళూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు,పార్టీ బలోపేతం,ప్రజా సమస్యల పరిష్కారం వంటి పలు ముఖ్యఅంశాలపై చర్చ జరిగింది.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,పార్టీ కార్యకలాపాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి విషయాలను వివరించారు. ముఖ్యంగా రానున్న స్థానిక ఎన్నికల సన్నాహాలు,గ్రామస్థాయిలో అభివృద్ధి పనుల ప్రాధాన్యతపై వివరించారు.మల్లికార్జున ఖర్గే సానుకూలంగా స్పందించి పార్టీ బలోపేతం దిశగా కృషి కొనసాగించాలని సూచించారు. ప్రజల మధ్య మరింతగా ఉండి వారి సమస్యలను తెలుసుకోవాలని గ్రామాల్లో కాంగ్రెస్ సిద్ధాంతాలను బలంగా చాటాలని సూచించారు. ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామి మాట్లాడుతూ...మల్లికార్జున ఖర్గే సూచనలు మాకు మార్గదర్శకం తెలంగాణలో కాంగ్రెస్ పునరుద్ధరణ కోసం కట్టుబడి ఉన్నాం.ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందే దిశగా కృషి కొనసాగిస్తాం" అన్నారు.ఈ సమావేశం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిందని, బెల్లంపల్లి నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయనున్నట్లు సమాచారం.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం..

**నాకల్ గిద్ద,అక్టోబర్ 21(సూర్యరేఖ)** పోలీస్ అమరవీరుల దినోత్సవం మంగళవారం నాగల్ గిద్ద పోలీస్ స్టేషన్లో ఎస్సై కే.రామకృష్ణ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా అమరులైన పోలీస్ సిబ్బంది పోలీస్ శాఖకు చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నాగల్ గిద్దలో ర్యాలీ చేపట్టారు.

# విధినిర్వహణలో పోలీసుల త్యాగం స్ఫూర్తి దాయకం





**శాంతియుత సమాజం,పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం..**
**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**
**విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం..**
**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** అమరుల త్యాగాలు,ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి..విధి నిర్వహణలో,దేశ రక్షణ కోసంప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే)ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఎస్పీ డాక్ట ర్ వినీత్,అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్,డి.ఎస్.పినల్లపు లింగయ్య, పోలీస్ అధికారులు ఘనంగా నివాళు లర్పించారు.

**ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**
శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 2 4/7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లో నూపోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఏక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే రియాక్ట్ అయి కంట్రోల్ చేయడం జరుగుతుందని చెప్పారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెంద దానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు.అమరులైన పోలీసులకు వారి కుటుంబాల కు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా మంగళవారం నివాళు లర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినో త్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుం టారాని ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే,తెజించి,ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం ఫణంగా పెట్టి ప్రజలకోసం సంఘ విద్రోహ శక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీ సులు చేసిన త్యాగానికి సాను భూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 2 1,అంటే పోలీసు అమర వీరుల దినం.1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్ధంగా తిప్పిగొట్టిన రోజు ఇది.ఈ సమరంలో ఎంతోమంది సైనికులు అమరులయ్యారు.ఆ రోజును పురస్కరించుకుంటూ విధినిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలనుస్మరించు కుందాం.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇది.1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్ పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడం జరిగింది. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతిఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా ప్రభుత్వం పాటిస్తోంని చెప్పారు.పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం ఈసమాజం కోరుకు నేది శాంతి,స్థిరత్వం అభివృద్ధి.పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి,సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావంతో పనిచేస్తుంది. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి చెప్పారు.అ మరవీరులు అయినపోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలుని ర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సంవత్సరంలో దేశ వ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల్లో191మంది పోలీసులు అమరులయ్యారు. నారాయణపేట జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారు వారి కుటుంబ సభ్యుల కు పోలీసు అండగా ఉంటారని తెలిపారు.పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లాఎస్పీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి.రియాజ్, డీఎస్పీ.ఎన్. లింగయ్య,పరేడ్ కమాండర్,ఆర్ఐ నరసింహ సిఐలు శివశంకర్,రామ్ లాల్ రాజేందర్ రెడ్డి సైదులు ఎస్.ఐలు వెంకటేశ్వర్లు నరేష్ ఎస్ఎం నవీద్ బాలరాజు భాగ్యలక్ష్మిరెడ్డి రమేష్ సునిత అశోక్ బాబు ఆర్ఎస్ఐలు శివశంకర్ శిరీష మద్దయ్య శ్వేత ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని..భర్త బలవన్మరణం



**రాజేంద్రనగర్,అక్టోబర్21(సూర్యరేఖ)** భార్య కాపురానికి రావడం లేదని తీవ్ర మనస్తాపానికి గురైన ఓ భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుడా కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుడా కాలనీలో నివాసముండే సంజయ్ కుమార్(23)డ్రైక్లీనింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.గత ఏడాది క్రితం ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఆయేషాను ప్రేమించి వివాహం చేసుకున్నాడు.వివాహమైన కొన్ని నెలలు బాగానే ఉన్నారు.తర్వాత భార్యాభర్తల మధ్య గొడవ జరగగా భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది.సంజయ్ కుమార్ తన భార్యను తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా భర్త దగ్గరికి వచ్చేందుకు నిరాకరించింది.తన భార్య సంసారానికి రావడంలేదని మనస్థాపం చెందిన సంజయ్ ఇంట్లోని ఫ్యానుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం



**రామాయంపేట,అక్టోబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో మంగళవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీసులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ...పోలీసు అమరవీరుల దినోత్సవం ప్రతి ఏటా అక్టోబర్ 21న జరుపుకుంటామన్నారు.ప్రజల భద్రత కోసం త్యాగాలు చేసిన అమరులైన వీరులకు శాంతి భద్రతల రక్షణలో ప్రాణాలు విడిచిన పోలీసులను స్మరించుకోవడం అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ స్మరణ సభలను నిర్వహిస్తామన్నారు.పోలీసు అమరులు చేసిన సాహసం గుర్తు చేస్తూ వారి కుటుంబాలను ఏటా గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు.ప్రజల రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయన్నారు.వారి త్యాగస్ఫూర్తి ప్రతి పోలీసు సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందన్నారు.పోలీసు సిబ్బంది దేశహితాన్ని ముందుంచి విధులను నిర్వర్తించాలని సూచించారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీసుల క్రమశిక్షణ పరిరక్షణ ప్రజానీక భద్రత కోసం ఎప్పుడూ ముందుండే పోలీసు సిబ్బందికి వందనాలు అర్పిస్తోందన్నారు.వీరి ధైర్యం కర్తవ్య నిబద్ధత భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలిచిందని,దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి పోలీసు అమరులు ఎప్పటికీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎస్సై2అరవింద్ కుమార్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మంజీరా నదిలో దూకి మహిళ ఆత్మహత్య..




**కొల్చారం,అక్టోబర్ 21(సూర్యరేఖ)** ఇంట్లో గొడవ పడి వెళ్లి మంజీర నదిలో దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఏడుపాయల్లో మంగళవారం వెలుగు చూసింది. పావన్నపేట ఎస్సైశ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి..రామాయంపేట మండలం కోమ ట్పల్లికి చెందిన రేణమ్మ (45) సోమవారం ఇంట్లో గొడవ పడి ఏడుపాయలకు వచ్చింది. మొదటి బ్రిడ్జి దగ్గర మంజీర నదిలో దూకింది.కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.ఆచూకీ లభించక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కాగా మంగళవారం సాయంత్రం నదిలో ఆమె మృతదేహం కనిపించడంతో పోలీసులు ఆమె భర్త మల్లేష్ కు సమాచారం అందించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జీవిత ధృవీకరణ పత్రాన్ని సమర్పించి పెన్షన్ ప్రయోజనాన్ని పొందండి..

**సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ హరిపచౌరీ**

**మంచిర్యాల,అక్టోబర్21(సూర్యరేఖ)** సింగరేణి పెన్షన్లు పొందుతున్న మాజీ విశ్రాంత కార్మికులు ప్రతి ఏడాది సమర్పించే డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ను నవంబర్ నెలలో సమర్పించాలని గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్ )ప్రాంతీయ కార్యాలయ కమిషనర్ హరి పచౌరీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన ఈ అంశంపై జార?ండ్ రాష్ట్రం, ధన్బాద్ లో గల బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ ప్రధాన కార్యాలయం కమిషనర్ కు లేఖ రాశారు. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డీఎల్సి) ప్రచారం 4.0 నవంబర్, 2025లో భారతదేశం అంతటా 2000 నగరాలు పట్టణాల్లో జరుగునున్నదని,ఈ ప్రచార సమయంలో డిఎల్సి సౌకర్యాలను పెన్షనర్లు పొందడానికి బొగ్గు గల పెన్షన్లు పాల్గొనే విషయంపై ఆయన లేఖ రాశారు.ఈ సందర్భంగా కమిషనర్ హరి పచౌరి మాట్లాడుతూ...సంబంధిత ప్రాంతీయ కార్యాలయ అధికారి పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విశ్రాంత బుగ్గల పెన్షనర్లు ఈ ప్రచార సమయంలో సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈడిఎల్ సి సమర్పించే అంశం ప్రధాన నినాదంగా ప్రత్యేక ప్రచారాన్ని ఆయా తారీకుల్లో నిర్వహిస్తున్నామని,పెన్షనర్లు తమ లైవ్ సర్టిఫికెట్ను డిజిటల్ గా సరళంగా ఉచితంగా సమర్పించడానికి వీలు కల్పించడం దీని ఉద్దేశం అన్నారు.దీని ప్రకారము గోదావరిఖనిలోని కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ రీజనల్ కార్యాలయంలో నవంబర్,2025 నెలలో ఎవరైతే పదవి విరమణ చేసిన పెన్షనర్లు ఉన్నారో వారి సౌలభ్యం కోసం ఈ కార్యాలయం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రచారాన్ని 4.0గ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రచారం కోసం శిబిరాల,వేదిక వివరాల షెడ్యూల్ ను వివరించారు.వచ్చేనెల అనగా నవంబర్లో 3,4 తారీకుల్లో రామగుండం -1 ఏరియాలో,అలాగే 6,7 తారీకుల్లో రామగుండం ఏరియా- హెచ్ లో శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు.అదేవిధంగా 10,11 తారీకుల్లో రామగుండం -3,ఎన్ ఈడిపిసి హైదరాబాదులో,12,13 తారీకుల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో,17,18 తారీకుల్లో మందమర్రి ఏరియాలో,24,25 తారీకుల్లో బెల్లంపల్లి ఏరియాతో పాటు గోలేటి ప్రాంతాల్లో ఈకార్యక్రమం ఉంటుందన్నారు.ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి ఏరియాలో19, 20 తారీకుల్లో ఏర్పాటు చేశామన్నారు.26న కార్యాలయానికి దాదాపుగా దగ్గరే ఉండే ఏరియాలైనా ఈశ్వర కృప వృద్ధాశ్రమం, వీర్లపల్లి,రామగుండం ఏరియా ఒకటిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కాగా గోదావరిఖని సీఎం పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో నవంబర్ 3 నుంచి 28 వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని కమిషనర్ వివరించారు.కావున గోదావరిఖని సీఎం పిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని విశ్రాంత మాజీ కార్మికులైన పెన్షనర్లు తాము ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతినెలా వారికి పెన్షన్ సక్రమంగా వచ్చేలా చూసుకోవాలని కమిషనర్ హరి పచౌరీ సూచించారు.అలాగే ఈ సమాచారాన్ని హైదరాబాదులోని సింగరేణి భవన్ ఎండి కార్యాలయానికి కూడా లేక ద్వారా పంపించడం జరిగిందని,గోదావరిఖని పరిధిలోని డీఎల్సి ప్రచారాన్ని నిర్వహించడానికి సింగరేణి యాజమాన్యం అన్ని ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాటు చేయాలని అన్ని ఏరియా కార్యాలయాలు కూడా దిశా నిర్దేశం చేయాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సంబంధిత గనులన్నింటినీ బొగ్గు గనుల పెన్షనర్లకు డిఎస్సి ప్రచారం గురించి తెలిపిన షెడ్యూల్ ప్రకారము డిఎల్సి కేంద్రాల్లో తెలియజేయాలని కూడా కోరామన్నారు.పెన్షన్ దారులు తమ వెంట డిజిటల్ జీవన్ ప్రమాణ పత్రాన్ని సమర్పించాలని తెలిపారు. పెన్షనర్లు ఆధార్ లింక్ మొబైల్ నంబర్ ను సమర్పించడానికి తమ వెంట పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను తమ వెంట తెచ్చుకోవాలని,అదేవిధంగా ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ బుక్ నన్ను కూడా తీసుకొని రావాలని ఆయన కోరారు.ఇది సమర్పించకపోతే పెన్షన్ నిలిచిపోయే ప్రమాదం ఉంటుందని,తాము చేస్తున్న ఈ కార్యక్రమాన్ని పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# దీపావళి వేళ క్యూట్ ఫోటోలు వైరల్

టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ సమంత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. అక్కినేని నాగచైతన్యకు విడాకులు ఇచ్చిన తర్వాత సమంత బ్రాండ్ మరింత పెరిగింది.మొదట్లో అనారోగ్యంతో బాధపడిన సమంత, ఆ తర్వాత ఆ క్రమక్రమంగా కోలుకుంది. అదే సమయంలో తన కెరీర్ పై ప్రత్యేక దృష్టి పెట్టి సక్సెస్ అవుతోంది సమంత. హీరోయిన్ గానే కాకుండా నిర్మాతగా కూడా ప్రస్తుతం హీరోయిన్ సమంత దూసుకు వెళ్తున్నారు. అటు వ్యాపారాలు కూడా లాభాల్లో దూసుకు వెళ్తున్నాయి. చేతినిండా సంపాదిస్తున్న సమంత తాజాగా దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఇటీవల హీరోయిన్ సమంత కొత్త ఇంటిని కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో తన కొత్త ఇంట్లోనే తాజాగా దీపావళి చేసుకున్నారట సమంత. అయితే ఈ వేడుకల్లో రాజ్ నిడిమోరు కూడా పాల్గొన్నారు. దీంతో సమంత దీపావళి వేడుకల ఫోటోలు సోషల్ మీడియాను దున్నేస్తున్నాయి. రాజ్ నిడిమోరుతో హీరోయిన్ సమంత రిలేషన్ పెట్టుకుందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అతన్నే హీరోయిన్ సమంత త్వరలో రెండో పెళ్లి చేసుకోబోతున్నట్లు కూడా వార్తలు వైరల్ చేశారు. అయితే దీనిపై ఇప్పటి వరకు ఈ ఇద్దరు ఎక్కడా కూడా స్పందించలేదు. కానీ సమంత ఎక్కడ ఉంటే అక్కడే రాజ్ నిడిమోరు కనిపిస్తున్న నేపథ్యంలో రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఇక లేటేస్ట్ గా దీపావళి వేడుకలు కూడా సమంతతో రాజ్ నిడిమోరు చేసుకున్నాడు.

# తరుణ భాస్కర్‌తో ఈషా రెబ్బ దీపావళి వేడుకలు



తెలుగు అమ్మాయి ఈషా రెబ్బ గురించి తెలియని వారు ఉండరు. 2012 సంవత్సరంలో లైఫ్ ఈజ్ బ్యూటీ ఫుల్ సినిమాతో మెరిసిన ఈ అందాల తార పలు సినిమాల్లో హీరోయిన్ గా కూడా ఛాన్స్ కొట్టేసింది.పెద్ద హీరోయిన్ గా పేరు సక్సెస్ కాలేకపోతున్న ఈశా రెబ్బ, చిన్న పాత్రలు వచ్చినా చేస్తోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, అరవింద సమేత వీర రాఘవ లాంటి సినిమాలలో సైడ్ హీరోయిన్ పాత్రలు చేసి మెప్పించింది. అయితే అలాంటి ఈషా రెబ్బ ఈ మధ్యకాలంలో పిట్టకథలు, 3రోజెస్ లాంటి వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఇది ఇలా ఉండగా తాజాగా ఈషా రెబ్బ గురించి ఓ సంచలన విషయం బయటకు వచ్చింది. దీపావళి సందర్భంగా దర్శకుడు తరుణ్ భాస్కర్ తో ఈషా రెబ్బ మెరిశారు. దీపావళి టపాకాయలు పేల్చుతూ సందడి చేశారు. విశ్వక్ సేన్ ఇంట్లో ఈ దీపావళి వేడుకలు జరిగినట్లు తెలుస్తోంది. దీంతో విశ్వక్ సేన్ ఇంటికి తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బ కలిసి వెళ్లారు. దీంతో వీళ్లిద్దరూ క్లోజ్ గా కనిపించిన ఫోటోలు వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలోనే తరుణ్, ఈషా రెబ్బ మధ్య రిలేషన్ ఉందని సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే ఇందులో ఏమాత్రం వాస్తవం లేదని మరికొందరు అంటున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో ఈషా రెబ్బ త్వరలో కొత్త సినిమా చేయబోతున్నారని, అందుకే అతనితో వెళ్ళినట్లు చెబుతున్నారు.

# బ్రేకప్‌పై రష్మిక రియాక్షన్!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందాన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కన్నడ నుంచి తెలుగులో అడుగుపెట్టిన ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్ గా ఎదిగారు.ముఖ్యంగా పుష్ప, యానిమల్ సినిమాలు చేసిన తర్వాత రష్మిక స్టార్ డం మొత్తం మారిపోయింది. ఇప్పుడు బాలీవుడ్ లోనే వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అందాల తార రష్మిక. ప్రస్తుతం ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ( %ఒష్ట్రవ +అతీశ్రీటతీఱవఅ%) ప్రమోషన్స్ లో హీరోయిన్ రష్మిక కూడా పాల్గొంటున్నారు. ఈ సినిమా నవంబర్ 7వ తేదీన రిలీజ్ కానుంది. రాహుల్ రవీంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రష్మికకు జోడిగా దీక్షిత్ శెట్టి మెరుస్తున్నారు. అయితే ఈ సినిమా గురించి పలు విషయాలు పంచుకున్న రష్మిక.. రిలేషన్ షిప్ బ్రేకప్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రేమలో బ్రేకప్ అయితే, అబ్బాయిల కంటే ఎక్కువగా అమ్మాయిలు బాధపడతారని ఆమె పేర్కొన్నారు. ఇది తన పర్సనల్ అభిప్రాయం అంటూ ఎమోషనల్ అయ్యారు. బ్రేకప్ విషయంలో అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలు బాధపడతారని ప్రచారం చేస్తున్నారు.. కానీ అందులో చాలా తప్పు ఉందని ఆమె పేర్కొన్నారు. ఆ విషయాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బాధను వ్యక్తపరిచేందుకు తాము గడ్డం పెంచలేము అని, మందు తాగలేమని ఆమె సెటైర్లు కూడా పేల్చారు. లోలోపల అమ్మాయిలకే బాధ ఎక్కువగా ఉంటుందన్నారు. కానీ ఆ బాధ బయటకు చూపించబోరని తెలిపారు. లవ్ ఫెల్యూర్ అయితే, గుండె పగిలిపోతుందంటూ పేర్కొన్నారు. దీంతో రష్మిక చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. కాగా విజయ్ దేవరకొండ, రష్మిక ఇద్దరు ఎంగేజ్మెంట్ చేసుకున్నట్లు మొన్న దసరా నుంచి వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

# థ్రిల్ చేసే 'ది బ్లాక్ గోల్డ్'



కథానాయిక సంయుక్త తొలిసారి ఓ ఫిమేల్ సెంట్రిక్ ఫిల్మ్‌లో నటిస్తున్నారు. యోగేష్ కెఎంసి దర్శకత్వం వహిస్తున్నారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి విజయ వంతమైన చిత్రాలు అందించిన నిర్మాత రాజేష్ దండా నిర్మిస్తున్నారు. హాస్య మూవీస్, మాగంటి పిక్చర్స్‌తో కలిసి చేస్తున్న ఆరవ సినిమా ఇది. సంయుక్త స్వయంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. సింధు మాగంటి సహ నిర్మాత. ఆదివారం మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి 'ది బ్లాక్ గోల్డ్' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్ చేశారు. టైటిల్ పోస్టర్ అదిరిపోయింది. దీపావళి సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ నేడు (సోమవారం) విడుదల కానుంది. దర్శకుడు యోగేష్ కెఎంసి థ్రిల్లర్ జానర్‌కి కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ ప్రేక్షకులకు థ్రిల్ చేయబోతున్నారు. సంయుక్త డైనమిక్ పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో ఆమె అద్భుతమైన స్టంట్స్ చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రానికి డీవోపీ: ఎ.వసంత్, సంగీతం: సామ్ సిఎస్, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, కథ- డైలాగ్స్: యోగేష్, ప్రసాద్ నాయుడు, స్క్రిప్ట్ కో-ఆర్డినేటర్: మధు విప్పర్తి, యాక్షన్: రామకృష్ణ, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి.

# జాక్ టైంలో ఇది జరిగింది!



చిన్న చిన్న పాత్రలతో మొదలుపెట్టి.. ఆ తర్వాత హీరోగా మారి.. స్టార్ ఇమేజ్ సంపాదంచిన నటుడు సిద్ధు కరోనా టైంలో ఓటీటీలో రిలీజైన కృష్ణ అండ్ హిజ్ లీల అతడికి ఫస్ట్ బ్రేక్ ఇవ్వగా.. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు బ్లాక్‌బస్టర్లయి తన రేంజ్ పెంచాయి. కానీ టిల్లు స్క్వేర్ తర్వాత వచ్చిన జాక్ మాత్రం పెద్ద డిజాస్టర్ అయి సిద్ధును తీవ్ర నిరాశకు గురి చేసింది. ఆ సినిమా మిగిల్చిన నష్టాల గురించి ఇండస్ట్రీలో పెద్ద చర్చే జరిగింది. టిల్లు స్క్వేర్ వసూళ్లలో పదో వంతు కూడా ఈ సినిమాకు రాకపోవడం.. భారీ బడ్జెట్ సినిమాలను మించి దీనికి నష్టాలు రావడం గురించి చాలా రోజులు ఇండస్ట్రీలో మాట్లాడుకున్నారు. సిద్ధును పరోక్షంగా టార్గెట్ చేస్తూ ఒక నిర్మాత ప్రెస్ మీట్లో చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. దీని గురించి తాజాగా కొందరు జర్నలిస్టులతో కలిసి పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో సిద్ధు స్పందించాడు. జాక్ సినిమా విషయంలో తనను కావాలనే టార్గెట్ చేశారని సిద్ధు అభిప్రాయపడ్డాడు. పనిగట్టుకుని తనను సెంటర్ చేసి నిందించే ప్రయత్నం జరిగిందని అతనన్నాడు. ఆ సమయంలో తాను బాధ పడ్డట్లు అతను చెప్పాడు. జాక్ సినిమా ఫెయిలయ్యాక తనను నిర్మాతలేమీ డబ్బులు అడగలేదని.. కానీ తనే ముందుకొచ్చి పారితోషకంలో కొంత భాగాన్ని (దాదాపు నాలుగన్నర కోట్లని వార్తలు వచ్చాయి) వెనక్కిచ్చినట్లు అతను వెల్లడించాడు. తాను ప్రశాంతంగా పడుకోవాలంటే ఆ డబ్బులు వెనక్కి ఇవ్వాలి అనిపించి ఇచ్చినట్లు అతను చెప్పాడు. ఎవరైనా స్టేజ్ మీద, ఇంటర్వ్యూల్లో కాన్ఫిడెంట్‌గా మాట్లాడితే జనం తట్టుకోలేరని.. ఇలా చేస్తే యారొగెన్స్ అంటారని.. ఎప్పుడూ చేతులు కట్టుకుని, వినమ్రంగా ఉండాలని కోరుకుంటారని అతనన్నాడు. తాను స్క్రిప్టు రాయగలనని చెప్పినా అది కూడా యారొగెన్స్ లాగా చూస్తారని సిద్ధు ఆశ్చర్యపోయాడు. తాను రాసిన స్క్రిప్టు సక్సెస్ అవుతుందా లేదా అన్నది వేరే విషయమని.. కానీ ఒక సీన్ రాయడం, దాన్ని తెరపై ప్రెజెంట్ చేయడం తనకు తెలుసని అతనన్నాడు. కానీ ఇలాంటివి చెబితే చాలామంది తట్టుకోలేరని సిద్ధు వ్యాఖ్యానించాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,